ప్రతి అక్షరం ప్రజాహితం

RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

# నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక -228 పేజీలు - 08 వెల - 04/- గురువారం19 జూన్ 2025




## రూ. 3వేలకే ఫాస్టాగ్

# వార్షిక పాస్

- వాహనదారులకు తీపికబురు.. కేంద్రం కీలక ప్రకటన!
- కేంద్రం నుంచి ఫాస్టాగ్ ఆధారిత వార్షిక పాస్ ప్రకటన
- ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం నుంచి అమలు
- వార్షిక పాస్ ధర రూ.3000గా ఖరారు
- ఏడాది లేదా 200 ట్రిప్పుల వరకు చెల్లుబాటు
- కార్లు, , వ్యాన్ల వంటి నాన్-కమర్షియల్ వాహనాలకు వర్తింపు
- త్వరలో యాక్టివేషన్ లింక్ అందుబాటులోకి

2లో



## మధ్యవర్తిత్వం

# అబద్ధం..!

2లో

- వాణిజ్య ఒప్పందమూ వట్టిదే
- అమెరికాకు రావాలని కోరిన ట్రంప్
- ముందస్తు కార్యక్రమాల వల్లకుదరదన్న మోదీ
- క్వాడ్ సదస్సుకు మోదీ ఆహ్వానం ..

### పాక్ ప్రాధేయపడితేనే.. దాడులు ఆపాం..

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తో ఫోన్లో ప్రధాని మోదీ

**కననాస్కిస్ (కెనడా):** పాకిస్తాన్ ప్రాధేయపడితేనే ఆపరేషన్ సిందూర్ దాడులు ఆపామని, అంతే తప్ప ఎవ్వరి మధ్యవర్తిత్వంతో కాదని భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మరోసారి స్పష్టం చేశారు. భారత్-పాక్ దేశాలు చేసుకున్న సీజ్ ఫైర్ ఒప్పందంలో అమెరికా ప్రమే యం ఎంత మాత్రమూ లేదని పునరుద్ఘాటించారు. ఆపరేషన్ సిందూ ర్ ఇంకా కొనసాగుతున్నదని చెప్పిన మోడీ.. పాకిస్తాన్ బుల్లెట్లకు భారత్ బాంబులతో ప్రతిస్పందిస్తుందని అన్నారు. జీ7 దేశాల శిఖరాగ్ర సమావేశంలో పాల్గొనేందుకు కెనడా వచ్చిన ప్రధాని మోడీ.. పలు వురు దేశాధినేతలతో సమావేశమయ్యారు. అయితే, తొలి సెషన్ సమ యంలోనే అమెరికాకు ట్రంప్ అర్ధాంతరంగా వెళ్లిపోవడంతో.. బుధ వారం ఫోన్ చేసి మరీ ట్రంప్ మోడీ సంభాషించారు. వీరి సంభాషణ దాదాపు 35 నిమిషాల పాటు కొనసాగింది. ఈ నేపథ్యంలో దాయాది దేశంతో కాల్పుల విరమణతోపాటు ఇతర అంశాలపై చర్చించేందుకు ఎటువంటి మధ్యవర్తిత్వం అంగీకరించలేదని, భవిష్యత్లో కూడాఅంగీకరించబోమని ట్రంప్కు మోడీ స్పష్టం చేశారు.



## మావోయిస్టులకు మరో

# ఎదురుదెబ్బ

### మారేడుమిల్లి అడవుల్లో ఎన్‌కౌంటర్..

- ముగ్గురు మావోయిస్టులు మృతి
- గాజర్ల రవి అలియాస్ ఉదయ్, అరుణ, అంజు అనే ముగ్గురు మావోలు మృతి

2లో

## రాష్ట్రంలో పరిస్థితులు

# దారుణం

- పల్నాడు జిల్లా రెంటపాళ్లలో మాజీ సీఎం జగన్ పర్యటన
- ఆత్మహత్య చేసుకున్న నాగమల్లేశ్వరరావు కుటుంబానికి పరామర్శ
- ఏపీలో అభివృద్ధి, సంక్షేమం లేవని, 'రెడ్ బుక్ రాజ్యాంగం' నడుస్తోందని విమర్శ
- నాగమల్లేశ్వరరావును బెదిరించిన సీఐపై చర్యలు తీసుకోవాలని డిమాండ్

సత్తెనపల్లి ఆంధ్ర ప్రగతి జూన్ 18: రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులు దారుణంగా ఉన్నాయని, పల్నాడు జిల్లా, సత్తెనపల్లి మండలం, రెంటపాళ్ల గ్రామానికి చెందిన కోర్లకుంట వెంకటేశ్వరరావు కుటుంబానికి జరిగిన అన్యాయమే దీనికి నిదర్శనమని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ



అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం ఆయన రెంటపాళ్లలో పర్యటించి, ఆత్మహత్యకు పాల్పడిన నాగమల్లేశ్వరరావు కుటుంబ సభ్యులను పరామర్శించారు. అంతకుముందు నాగమల్లేశ్వరరావు విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం జగన్ మీడియాతో మాట్లాడారు. మిగతాది 2లో...

### జగన్ పల్నాడు పర్యటనలో అపశృతి

కాన్వాయ్ ఢీకొని ఒకరు...

సొమ్మసిల్లి మరొకరు మృతి



# పన్నుల వసూళ్లపై ప్రజలకు అవగాహన

అమరావతి **ఆంధ్ర ప్రగతిజూన్ 18:** పన్నుల వసూళ్లలో అవగాహన కల్పించాలని, వేధింపులకు పాల్పడవద్దని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు సూచించారు. పన్నులను సకాలంలో వసూలు చేయాల్సిందేనని అయితే ప్రజలపై ఒత్తిడి తేవద్దన్నారు. వెలగపూడిలోని సచివాలయంలో ఆదాయార్జన శాఖలపై సీఎం సమీక్ష నిర్వహించారు. వ్యవస్థలో లొసుగులు వాడుకొని రెవెన్యూకు గండి కొడితే కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. రెవెన్యూ, రిజిస్ట్రేషన్ల సేవలు యూజర్ ఫ్రెండ్లీగా ఉండాలన్నారు. ఆదాయార్జనకు కొత్త మార్గాలు అన్వేషించాలని ఆదేశించారు. ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌తో పాటు పలువురు ఉన్నతాధికారులు సమీక్షలో పాల్గొన్నారు.



# హైదరాబాద్‌లో గూగుల్ సేఫ్టీ సెంటర్

## ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి

- డిజిటల్ భద్రతే ఈ కేంద్రం ప్రధాన ఉద్దేశమని వెల్లడి
- నైపుణ్యాభివృద్ధికి స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేశామన్న సీఎం
- 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యమని వెల్లడి

**హైదరాబాద్ ఆంధ్ర ప్రగతి జూన్ 18:** హైటెక్ సిటీలో గూగుల్ సెక్యూరిటీ ఇంజినీరింగ్ సెంటర్ 2 ఎకరాల విస్తీర్ణంలో ఉండగా, దానికి సమీపంలోనే ఇందిరా మహిళా శక్తి సెంటర్ మూడున్నర ఎకరాల్లో ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ మహిళలు గూగుల్‌కు గట్టి పోటీ అని ఆయన సరదాగా వ్యాఖ్యానించారు

మిగతాది 2లో....

## కర్నూలులో హైకోర్టు బెంచ్ కు

# సహకరించండి



- ఢిల్లీ పర్యటనలో బిజీగా మంత్రి లోకేశ్
- వరుసగా కేంద్రమంత్రులతో భేటీ
- రామ్ మేఘవాల్‌తో చర్చించిన లోకేశ్
- చిరాగ్ పాశ్వాన్‌తో పలు అంశాలపై చర్చ

**ఆంధ్ర ప్రగతి న్యూ ఢిల్లీ జూన్ 18:** దిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్‌తో ఏపీ మంత్రి నారా లోకేశ్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ.. ' రాయలసీమలో హైకోర్టు బెంచ్ ఏర్పాటు అక్కడి ప్రజల చిరకాల కోరికని అన్నారు. కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు సహకరించండి. మిగతాది 2లో...

# కేసీఆర్, జగన్ నా ఫోన్ ట్యాప్ చేయించారు



- రేవంత్, చంద్రబాబు విచారణను వేగవంతం చేయాలి: షర్మిల
- వ్యక్తిగత సంభాషణలు దొంగచాటుగా విన్నారన్న షర్మిల
- ఇది వ్యక్తిగత గోప్యతకు, ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని వ్యాఖ్య

2లో

# హైదరాబాద్‌లో గూగుల్ సేఫ్టీ సెంటర్

(మొదటి పేజీ తరువాయి)

బుధవారం హైదరాబాద్‌లో గూగుల్ సంస్థ ఏర్పాటు చేసిన సేఫ్టీ ఇంజినీరింగ్ సెంటర్‌ను (జీఎస్ఈసీ) ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రపంచం వేగంగా డిజిటల్ యుగం వైపు పయనిస్తోందని, ఈ నేపథ్యంలో డిజిటల్ సమాచార భద్రత ఎంతో కీలకమని ఆయన పేర్కొన్నారు. ప్రజల డిజిటల్ సమాచారం సురక్షితంగా ఉన్నప్పుడే వారు క్షేమంగా ఉన్నట్లు భావించాలని ఆయన అభిప్రాయపడ్డారు. హైదరాబాద్‌లో గూగుల్ సేఫ్టీ ఇంజినీరింగ్ సెంటర్‌ను ప్రారంభించడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. డిజిటల్ భద్రతను పెంపొందించడమే ఈ కేంద్రం యొక్క ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. "గూగుల్ ఒక ఇన్నోవేటివ్ కంపెనీ, మా ప్రభుత్వం కూడా ఇన్నోవేటివ్‌గానే పని చేస్తుంది. రాష్ట్రంలో యువత నైపుణ్యాలను పెంచేందుకు ప్రత్యేకంగా స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేశాం" అని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రం పెట్టుబడులకు ఉత్తమ గమ్యస్థానంగా మారుతోందని, అందుకు తమ



ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలే కారణమని వివరించారు. రాష్ట్ర ఆర్థిక ప్రగతి లక్ష్యాలను కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా ప్రస్తావించారు. "2035 నాటికి తెలంగాణను 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నాం" అని ఆయన పేర్కొన్నారు. 'తెలంగాణ రైజింగ్' కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా మార్చే బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టామని వెల్లడించారు. "ఇక్కడి మహిళలు కేవలం లబ్ధిదారులుగా మిగిలిపోకుండా, ధనిక పెట్టుబడిదారులకు దీటైన పోటీదారులుగా ఎదుగుతున్నారు. ప్రభుత్వంలో ఎప్పటికప్పుడు నూతన ఆవిష్కరణలు, వినూత్న విధానాలు తీసుకొస్తున్నాం" అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించారు.

# అమిత్ షాతో మంత్రి నారాలోకేశ్ భేటీ

**ఆంధ్ర ప్రగతి న్యూ ఢిల్లీ జూన్ 18:**

ఏపీ మంత్రి నారా లోకేశ్ బుధవారం ఢిల్లీలో కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షాతో సమావేశమయ్యారు. ఈ భేటీ దాదాపు 25 నిమిషాల పాటు సాగింది. రాష్ట్రానికి సంబంధించిన అనేక కీలకమైన అంశాలపై వీరిద్దరి మధ్య చర్చ జరిగినట్లు సమాచారం.

ఈ సందర్భంగా ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలు, కేంద్ర సహకారంతో అమలుచేస్తున్న వివిధ అభివృద్ధి పనుల పురోగతి, రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులను లోకేశ్ వివరించారు. ఈనెల 21న విశాఖలో ప్రధాని మోదీ హాజరయ్యే యోగాంధ్ర కార్యక్రమానికి విస్తృతమైన ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలో అమలవుతున్న ప్రాజెక్టుల పురోగతిని వివరిస్తూ కొత్తప్రాజెక్టులకు కేంద్రం సహకారం అందించాలని కోరారు. యువగళం పాదయాత్ర అనుభవాలతో రూపొందించిన యువగళం పుస్తకాన్ని అమిత్ షాకు అందజేశారు. సుదీర్ఘ పాదయాత్రతో ప్రజల్లో చైతన్యాన్ని నింపిన లోకేశ్‌ను అమిత్ షా ప్రత్యేకంగా అభినందించారు. చంద్రబాబు సుదీర్ఘ పాలన అనుభవం ఏపీని అభివృద్ధి బాటలో నడిపిస్తుంది, ఏపీలో డబుల్ ఇంజన్ సర్కారుకు కేంద్ర సహకారం కొనసాగుతుందని అమిత్ షా భరోసా ఇచ్చారు. ఈ సమావేశం అనంతరం లోకేశ్ మరికొందరు కేంద్ర మంత్రులను కూడా కలవనున్నట్లు సమాచారం. కేంద్ర మంత్రులు చిరాగ్ పాశ్వాన్, అర్జున్‌రామ్ మేఘ్వాల్‌ను ఆయన కలవనున్నారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా లోకేశ్ ఈరోజు ఉదయం భారత ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్‌తో కూడా మర్యాదపూర్వకంగా భేటీ అయిన విషయం తెలిసిందే. రాష్ట్రానికి సంబంధించిన అంశాలపై కేంద్ర ప్రభుత్వ పెద్దలతో వరుస భేటీలు నిర్వహిస్తుండటం ప్రాధాన్యతను సంతరించుకుంది.

# రూ. 3వేలకే ఫాస్టాగ్ వార్షిక పాస్

**ఆంధ్ర ప్రగతి న్యూ ఢిల్లీ జూన్ 18:**

జాతీయ రహదారులపై ప్రయాణించే వారికి కేంద్ర ప్రభుత్వం శుభవార్త అందించింది. ఫాస్టాగ్ వినియోగదారుల కోసం ప్రత్యేకంగా వార్షిక పాస్‌ను తీసుకురానున్నట్లు ప్రకటించింది. ఈ నిర్ణయంతో లక్షలాది మంది ప్రైవేటు వాహనదారులకు ప్రయాణం మరింత సౌకర్యవంతంగా మారనుంది. ముఖ్యంగా తరచూ జాతీయ రహదారులపై ప్రయాణించే వారికి ఈ పాస్ ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని భావిస్తున్నారు.

**కేవలం రూ. 3వేలకే ఫాస్టాగ్ వార్షిక పాస్**

ఈ నూతన ఫాస్టాగ్ ఆధారిత వార్షిక పాస్‌ను స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆగస్టు 15 నుంచి అందుబాటులోకి తీసుకురానున్నట్లు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ తెలిపారు. ఈ విషయాన్ని ఆయన 'ఎక్స్' (ట్విట్టర్) ద్వారా వెల్లడించారు. ఈ వార్షిక పాస్ పొందాలనుకునేవారు రూ.3000 చెల్లించాల్సి ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ పాస్ యాక్టివేట్ చేసుకున్న నాటి నుంచి ఏడాది పాటు లేదా 200 ట్రిప్పుల వరకు చెల్లుబాటు అవుతుందని మంత్రి స్పష్టం చేశారు. ఈ రెండింటిలో ఏది ముందుగా పూర్తయితే, అప్పటితో పాస్ గడువు ముగుస్తుంది. ప్రస్తుతం ఈ సౌకర్యం కార్లు, జీపులు, వ్యాన్‌ల వంటి వాణిజ్యేతర (నాన్-కమర్షియల్) వాహనాలకు మాత్రమే వర్తిస్తుందని గడ్కరీ తన పోస్ట్‌లో వివరించారు.

దేశవ్యాప్తంగా ఉన్న అన్ని జాతీయ రహదారులపై ఈ వార్షిక పాస్ చెల్లుబాటు అవుతుందని కేంద్రమంత్రి తెలిపారు. పాస్‌ను యాక్టివేట్ చేసుకోవడానికి త్వరలోనే ఒక ప్రత్యేక లింక్‌ను అందుబాటులోకి తీసుకువస్తామని ఆయన చెప్పారు. ఈ లింక్ 'రాజ్‌మార్గ్' యాప్‌తో పాటు ఎన్‌హెచ్ఏఐ (భారత జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ), ఎంఓఆర్‌టీహెచ్ (రహదారి రవాణా మరియు రహదారుల మంత్రిత్వ శాఖ) అధికారిక వెబ్‌సైట్లలో అందుబాటులో ఉంటుందని ఆయన తెలిపారు.

ప్రయాణికుల నుంచి చాలాకాలంగా వస్తున్న డిమాండ్‌ను పరిగణనలోకి తీసుకుని ఈ వార్షిక పాస్‌ను ప్రవేశపెడుతున్నట్లు గడ్కరీ తెలిపారు. ఈ నిర్ణయం వల్ల టోల్‌ప్లాజాల వద్ద రద్దీ తగ్గడమే కాకుండా టోల్ రుసుముకు సంబంధించిన వివాదాలు కూడా తగ్గుముఖం పడతాయని ఆయన అభిప్రాయపడ్డారు. లక్షలాది మంది ప్రైవేటు వాహన యజమానులకు ఇది మరింత సౌకర్యవంతమైన, సులభతరమైన ప్రయాణ అనుభూతిని అందిస్తుందని మంత్రి నితిన్ గడ్కరీ ఆశాభావం వ్యక్తం చేశారు.

**ఫాస్టాగ్ వార్షిక పాస్.. గేమ్‌ఛేంజర్**
**డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ హర్షం**

జాతీయ రహదారులపై ప్రయాణించే వారికి ఊరటనిస్తూ కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ఫాస్టాగ్ ఆధారిత వార్షిక పాస్‌ల వ్యవస్థపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ హర్షం వ్యక్తం చేశారు. కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ తీసుకున్న ఈ నిర్ణయం, భారత రహదారి మౌలిక సదుపాయాల ప్రస్థానంలో ఒక గేమ్ ఛేంజర్‌గా నిలుస్తుందని ఆయన అభివర్ణించారు. ఈ మేరకు పవన్ కల్యాణ్ 'ఎక్స్ (ట్విట్టర్)' వేదికగా తన అభిప్రాయాలను పంచుకున్నారు. ఫాస్టాగ్ వార్షిక పాస్‌లను ప్రవేశపెట్టాలన్న ప్రయాణికుల చిరకాల డిమాండ్‌కు ఈ నిర్ణయంతో సరైన పరిష్కారం లభించిందని పవన్ పేర్కొన్నారు. టోల్ చెల్లింపుల ప్రక్రియను సులభతరం చేయడంతో పాటు ప్రయాణ ఖర్చులను గణనీయంగా తగ్గించడం ద్వారా ప్రైవేటు వాహన యజమానులకు ఈ కొత్త విధానం ఎంతో మేలు చేస్తుందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. "రూ.3000 వార్షిక పాస్‌తో వాహనదారులకు ఆర్థికంగా ఉపశమనం కలగడమే కాకుండా, దేశవ్యాప్తంగా సున్నితమైన, వేగవంతమైన, ఎలాంటి వివాదాలకు తావులేని విధంగా హైవే ప్రయాణం సాధ్యమవుతుంది" అని జనసేనాని పేర్కొన్నారు. ముఖ్యంగా టోల్ ప్లాజాల సమీపంలో నివసిస్తూ, తరచూ ప్రయాణించే వారికి ఈ విధానం వల్ల సమయంతో పాటు ఆర్థిక భారం కూడా తగ్గుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని ప్రభుత్వానికి ప్రజాపాలన పట్ల ఉన్న నిబద్ధతకు నితిన్ గడ్కరీ తీసుకున్న ఈ నిర్ణయం ఒక నిదర్శనమని పవన్ కొనియాడారు. కాగా, ఫాస్టాగ్ ఆధారిత వార్షిక పాస్‌లను ఆగస్టు 15 నుంచి అందుబాటులోకి తీసుకురానున్నట్లు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ తాజాగా ప్రకటించిన సంగతి తెలిసిందే. రూ.3000 చెల్లించి ఈ పాస్‌ను పొందవచ్చని ఆయన 'ఎక్స్ (ట్విట్టర్)' లో వెల్లడించారు. గడ్కరీ చేసిన ఈ పోస్టును రీట్వీట్ చేస్తూ పవన్ కల్యాణ్ పైవిధంగా స్పందించారు. అయితే, ప్రస్తుతం కార్లు, జీపులు, వ్యాన్‌ల వంటి వాణిజ్యేతర వాహనాలకు వర్తించేలా కేంద్రం ప్రకటించిన ఈ పాస్‌కు సంబంధించిన పూర్తిస్థాయి మార్గదర్శకాలు, వర్తించే నిబంధనలు ఇంకా వెలువడాల్సి ఉంది.

# కేసీఆర్, జగన్ నా ఫోన్ ట్యాప్ చేయించారు

## రేవంత్, చంద్రబాబు విచారణను వేగవంతం చేయాలి: షర్మిల

తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్, ఏపీ మాజీ ముఖ్యమంత్రి జగన్ లపై ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ చీఫ్ షర్మిల తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తన ఫోన్‌ను ట్యాప్ చేశారని, ఇది అత్యంత దుర్మార్గమైన చర్య అని ఆమె మండిపడ్డారు. ఈ వ్యవహారంపై ఆమె తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మీడియా సమావేశంలో వైఎస్ షర్మిల మాట్లాడుతూ, "ఇంత దుర్మార్గంగా వ్యవహరిస్తారా?" అంటూ వైఎస్ జగన్‌ను ఉద్దేశించి తీవ్ర స్వరంతో ప్రశ్నించారు. గత ప్రభుత్వాల హయాంలో తన ఫోన్‌ను నిరంతరం ట్యాప్ చేశారని ఆమె ఆరోపించారు. కేవలం రాజకీయ ప్రత్యర్థి అయినందుకే తన వ్యక్తిగత సంభాషణలను కూడా దొంగచాటుగా విన్నారని, ఇది వ్యక్తిగత గోప్యతకు తీవ్ర భంగం కలిగించడమే కాకుండా, ప్రజాస్వామ్య విలువలకు కూడా విఘాతమని ఆమె పేర్కొన్నారు. తెలంగాణలో కేసీఆర్ ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్‌లో వైఎస్ జగన్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఈ ఫోన్ ట్యాపింగ్ తతంగం నడిచిందని షర్మిల ఆరోపించారు. "ఒక మహిళ అని కూడా చూడకుండా, ఒక రాజకీయ నాయకురాలిగా నా కార్యకలాపాలను అడ్డుకోవడానికి, నా వ్యూహాలను తెలుసుకోవడానికి ఇంత నీచమైన చర్యలకు పాల్పడ్డారు" అని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఫోన్ ట్యాపింగ్ ద్వారా సేకరించిన సమాచారాన్ని తమ రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకున్నారని ఆమె దుయ్యబట్టారు. ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ, ఇటువంటి చర్యలు ప్రజాస్వామ్యంలో ఎంతమాత్రం ఆమోదయోగ్యం కావని అన్నారు. అధికారంలో ఉన్నవారు తమ అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ, ప్రత్యర్థులపై నిఘా పెట్టడం, వారి సంభాషణలను రహస్యంగా వినడం వంటివి చట్టవ్యతిరేకమని, నైతికంగా కూడా తప్పని ఆమె స్పష్టం చేశారు. ఈ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై సమగ్రమైన విచారణ జరిపించాలని, ఇందులో ప్రమేయం ఉన్న ప్రతి ఒక్కరినీ చట్టం ముందు నిలబెట్టి కఠినంగా శిక్షించాలని ఆమె డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని ఆమె హితవు పలికారు. ప్రజల వ్యక్తిగత స్వేచ్ఛను, గోప్యతను కాపాడటంలో ప్రభుత్వాలు విఫలమైతే ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడుతుందని ఆమె హెచ్చరించారు.

గతంలో వైవీ సుబ్బారెడ్డి సైతం ట్యాపింగ్ విషయాన్ని ధ్రువీకరించి, ఓ ఆడియోను తనకు వినిపించారని షర్మిల వెల్లడించారు. తెలంగాణలో తనను రాజకీయంగా, ఆర్థికంగా అణగదొక్కేందుకే కేసీఆర్, జగన్ కలిసి ఈ కుట్ర పన్నారని ఆమె తీవ్రంగా ఆరోపించారు. ఫోన్ ట్యాపింగ్ ఘటనపై తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు రేవంత్‌రెడ్డి, చంద్రబాబు నాయుడు తక్షణం విచారణను వేగవంతం చేయాలని ఆమె డిమాండ్ చేశారు. కేసీఆర్ కోసం జగన్ తనను రాజకీయంగా అణచివేయాలని చూశారని షర్మిల ఆవేదన వ్యక్తం చేశారు. విచారణకు ఎప్పుడు పిలిచినా తాను హాజరవుతానని స్పష్టం చేశారు.

# రాష్ట్రంలో పరిస్థితులు దారుణం

(మొదటి పేజీ తరువాయి)

గత ఏడాది అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్ రోజున రెంటపాళ్ల ఉపసర్పంచ్‌గా ఉన్న నాగమల్లేశ్వరరావుపై తెలుగుదేశం, జనసేన నాయకులు తప్పుడు ఆరోపణలు చేశారని జగన్ ఆరోపించారు. ఆ ఆరోపణలతో పోలీసులు ఆయనను పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లి తీవ్రంగా అవమానించారని అన్నారు. ఎన్నికల్లో కూటమికి అనుకూల ఫలితాలు వచ్చిన తర్వాత నాగమల్లేశ్వరరావు ఇంటిపై దాడులు చేసి, ఊరు విడిచి వెళ్లిపోవాలని, లేకపోతే రౌడీ షీట్ తెరుస్తామని స్వయంగా సీఐ బెదిరించారని ఆవేదన వ్యక్తం చేశారు.

"జూన్ 5వ తేదీ రాత్రి పోలీసులు నాగమల్లేశ్వరరావును వదిలిపెట్టగా, ఆయన నేరుగా గుంటూరులోని తన సోదరుడి ఇంటికి వెళ్లారు. అక్కడి నుంచి తన తండ్రి వెంకటేశ్వరరావుకు ఫోన్ చేసి, పోలీసులు తనను బెదిరించిన తీరును వివరించారు. పోలీసుల వేధింపుల వల్లే నాగమల్లేశ్వరరావు ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. తండ్రి ఎంత ప్రయత్నించినా కుమారుడిని కాపాడుకోలేకపోయారు" అని జగన్ ఆవేదనగా చెప్పారు. నాగమల్లేశ్వరరావు ఇంటిపై దాడి చేసిన వారిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని, ఆయన తండ్రి వెంకటేశ్వరరావు ఫిర్యాదు చేసినా పోలీసులు పట్టించుకోలేదని జగన్ ఆరోపించారు.

"నాగమల్లేశ్వరరావును బెదిరించిన ఆ సీఐపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకున్నారు? భార్య, కుమార్తె ఉన్న నాగమల్లేశ్వరరావు కుటుంబానికి చంద్రబాబు ఏం సమాధానం చెబుతారు? ఘటన జరిగి ఏడాది గడిచినా ఆ కుటుంబం ఇంకా శోకంలోనే ఉంది" అని జగన్ ప్రశ్నించారు.

ఇదే నియోజకవర్గంలో లక్ష్మీనారాయణ అనే మరో వైఎస్సార్‌సీపీ కార్యకర్త కూడా పోలీసుల వేధింపులు భరించలేక పురుగుల మందు తాగి ఆత్మహత్యకు యత్నించాడని, ప్రస్తుతం ఆయన చావుబతుకుల మధ్య ఉన్నాడని జగన్ ఆవేదన వ్యక్తం చేశారు.

# జగన్ పల్నాడు పర్యటనలో అపశృతి

మాజీ సీఎం, వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జిల్లా పర్యటనలో అపశృతి చోటు చేసుకుంది. జగన్ పర్యటనలో అపశృతి చోటు చేసుకుని ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు. ఇప్పటికే జగన్ కాన్వాయ్ ఢీకొని ఓ వృద్ధుడు మృతి చెందగా.. ఇప్పుడు మరో వ్యక్తి ప్రాణాలు కోల్పోయాడు. సత్తెనపల్లి గడియారం స్తంభం వద్ద ఆ పార్టీకి చెందిన కార్యకర్త సొమ్మసిల్లి పడిపోయాడు. వెంటనే ఆస్పత్రికి తరలించగా.. అప్పటికే అతడు మరణించినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతుడు సత్తెనపల్లి కి చెందిన జయవర్ధన్ రెడ్డిగా గుర్తించారు. జయవర్ధన్ రెడ్డి సత్తెనపల్లిలో ఆటోమొబైల్ షాపును నిర్వహిస్తున్నాడు. అయితే క్లాక్ టవర్ వద్ద జగన్ రెడ్డి రాకతో ఒత్తిడి పెరిగింది. ఈ సమయంలో అక్కడే ఉన్న జయవర్ధన్ ఊపిరి ఆడక కిందపోయాడు.

# అడవుల్లో ఎన్‌కౌంటర్..

# ముగ్గురు మావోయిస్టులు మృతి

**ఆంధ్ర ప్రగతి న్యూ ఢిల్లీ జూన్ 18:** మావోస్టులకు మరో ఎదురుదెబ్బ తగిలింది. అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి అడవుల్లో ఇవాళ తెల్లవారుజామున భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. చింతకూలు, కొయ్యలగూడెం, కొండమొదలు పరిసర అటవీ ప్రాంతాల్లో భద్రతా బలగాలు, మావోల మధ్య జరిగిన కాల్పుల్లో ముగ్గురు మావోయిస్టు కీలక నేతలు మృతి చెందారు. ఇందులో సెంట్రల్ కమిటీ సభ్యుడు గాజర్ల రవి అలియాస్ ఉదయ్, జోనల్ కమిటీ సభ్యురాలు, ఇటీవల మృతిచెందిన మావోయిస్టు అగ్రనేత చలపతి భార్య అరుణతో పాటు మరో మావోయిస్టు అంజు ఉన్నారు. ఘటనాస్థలంలో మూడు ఏకే 47 రైఫిల్స్‌ను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. మరి కొంతమంది మావోయిస్టులు ఉన్నట్టు సమాచారం అందడంతో మారేడుమిల్లి అడవుల్లో గ్రేహౌండ్స్ బలగాల కూంబింగ్ కొనసాగుతోంది. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# మధ్యవర్తిత్వం అబద్ధం..!

**ఆంధ్ర ప్రగతి న్యూ ఢిల్లీ జూన్ 18:**

కెనడా నుంచి తిరిగి వెళ్తున్న సమయంలో అమెరికా రావాలని మోడీని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆహ్వానించారు. అయితే, ముందస్తు షెడ్యూల్ ఉన్న కారణంగా మీ ఆహ్వానాన్ని మన్నించలేనని భారత ప్రధాని వివరించినట్లు విక్రమ్ మిస్త్రీ తెలిపారు. కాగా, త్వర లోనే ద్వైపాక్షికంగా భేటీ అవ్వాలని ఇరు దేశాధినేతలు నిర్ణయించినట్లు చెప్పారు. 'భారత్లో జరిగే క్వాడ్ సమావేశానికి రావాలంటూ మోడీ.. ట్రంప్ను ఆహ్వానించారు. మోడీ ఆహ్వానాన్ని అంగీకరించిన అమెరికా అధ్యక్షుడు.. భారత్లో పర్యటించేందుకు ఉత్సుకతతో ఉన్నానని తెలిపారు' అని మిస్త్రీ చెప్పారు. ఈ ఏడాది చివర్లో క్వాడ్ సమ్మిట్ను భారత్ నిర్వహించే అవకాశం ఉన్నది. చైనా ఆధిపత్యం చెలాయించ దానికి ప్రయత్నిస్తున్న ఇండో-పసిఫిక్ ప్రాంతంలో స్థిరత్వాన్ని నిర్ధారించడంలో క్వాడ్ వ్యూహాత్మక ప్రాముఖ్యతను ఇద్దరు నాయకులు పునరుద్ఘాటించినట్లుగా తెలుస్తున్నది. కాగా, మూడు దేశాల పర్యటన లో చివరి దశలో భాగంగా మోడీ కెనడా నుంచి క్రొయేషియాకు బయల్దేరి వెళ్లారు. భారత ప్రధాని ఈ బాల్కన్ దేశాన్ని పర్యటించడం ఇదే తొలిసారి కావడం విశేషం. సైనిక చర్యలను నిలిపివేయాలనే నిర్ణయం ఇరుపక్షాల సైన్యాల మధ్య జరిగిన చర్చల సమయంలో తీసుకున్నారని, అమెరికా మధ్యవర్తిత్వం లేకుండానే నేరుగా ఒప్పందం తీసుకున్నారని ట్రంప్తో చెప్పడంతో... కాల్పుల విర మణకు తాను మధ్యవర్తిత్వం వహించానని ట్రంప్ చేసిన వాదనలను తిప్పికొట్టారు. ఈ విషయాలను ట్రంప్కు ఫోన్లో స్పష్టం చేసినట్లు కేంద్ర విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్త్రీ వెల్లడించారు. పహల్గాం ఉగ్ర వాద దాడి అనంతరం ట్రంప్.. మోడీకి ఫోన్ చేసి సంతాపం తెలిపారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా చేసే పోరాటంలో అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఆ తర్వాత వీరిద్దరూ ఇప్పుడే మాట్లాడుకోవడంతో 'ఆపరేషన్ సిందూర్' వివరాలను అమెరికా అధ్యక్షుడికి మోడీ వివ రించారు. 'పహల్గాం, ఆపరేషన్ సిందూర్ పరిణామాల సమయంలో భారత్-అమెరికా మధ్య ఏ స్థాయిలోనూ వాణిజ్య ఒప్పందం గురించి చర్చ జరగలేదు. భారత్-పాకిస్తాన్ మధ్య అమెరికా మధ్యవర్తిత్వం పెనా చర్చ జరగలేదు. కాల్పుల విరమణ ఒప్పందానికి సంబంధించి భారత్-పాక్ మధ్య మిలిటరీ స్థాయి చర్చలు జరిగాయి. పాక్ ప్రాధేయ పడటంతో ఆపరేషన్ సిందూర్'ను నిలిపివేశాం. ఇప్పుడే కాదు, ఎప్పు దూభారత్ ఇతరుల మధ్యవర్తిత్వాన్ని అంగీకరించబోదనే విషయాన్ని ట్రంప్కు మోడీ స్పష్టంగా చెప్పారు. ఈ విషయంపై భారత్లో పూర్తి రాజకీయ ఏకాభిప్రాయం ఉన్నది' అని మిస్త్రీ పేర్కొన్నారు. ఇజ్రాయెల్ -ఇరాన్ మధ్య వివాదం, రష్యా-ఉక్రెయిన్ వివాదం గురించి కూడా ట్రంప్, మోడీ చర్చించారు. వీలైనంత త్వరగా శాంతి కోసం రష్యా -ఉక్రెయిన్ మధ్య ప్రత్యక్ష సంభాషణ అవసరమని, దీని కోసం ప్రయత్నాలు కొనసాగించాలని ఇరువురు నేతలు అంగీకరించారని వ్యక్తం చేశారు.

# కర్నూలులో హైకోర్టు బెంచ్ కు సహకరించండి

(మొదటి పేజీ తరువాయి)

న్యాయపరమైన అవసరాల కోసం రాయలసీమ ప్రజలు ఏపీ రాజధానికి రావడానికి 500 కి.మీ పైగా ప్రయాణించాల్సి ఉంటుంది. యువగళం పాదయాత్ర సందర్భంగా సీమ ప్రజలు, న్యాయవాదులు హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేయాలని విన్నవించారు. వారి ఆకాంక్షలకు అనుగుణంగా త్వరితగతిన బెంచ్ ఏర్పాటుకు సహకరించాలి. రాష్ట్రంలోని కోర్టుల్లో జ్యుడిషియరీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధికి సహకారం అందించండని కేంద్రమంత్రిని కోరారు. యువగళం పాదయాత్రపై రూపొందించిన పుస్తకాన్ని లోకేశ్ కేంద్రమంత్రికి అందజేశారు. ఇకపోతే కేంద్ర ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల మంత్రి చిరాగ్ పాశ్వాన్‌ను కలిశారు.. పండ్లతోటల అభివృద్ధికి అన్నివిధాల అనుకూలమైన వాతావరణం కలిగిన రాయలసీమను హార్టికల్చర్ హబ్ గా తీర్చిదిద్దేందుకు సహకారం అందించాలని చిరాగ్ పాశ్వాన్ కు మంత్రి నారా లోకేష్ విజ్ఞప్తిచేశారు. కేంద్రమంత్రి చిరాగ్ పాశ్వాన్ తో మంత్రి లోకేష్ న్యూఢిల్లీలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ? రాయలసీమలో రైతులు మామిడి, అరటి, టమోటా, బత్తాయి, దానిమ్మ, డేట్స్ వంటి పండ్లతోటలను పెద్దఎత్తున సాగు చేస్తున్నారు. అయితే పంట చేతికొచ్చే సమయంలో గిట్టుబాటు ధర లభించక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన దృష్టికి తీసుకెళ్లారు.. యువగళం పాదయాత్ర సందర్భంగా వారి కష్టాలను ప్రత్యక్షంగా చూశాను అన్నారు నారా లోకేష్? ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు ద్వారా అక్కడి రైతులకు మెరుగైన రేట్లు లభించి ఆదాయం పెరిగే అవకాశం ఉంది. రాయలసీమలో ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో పెట్టుబడులకు సహకరించాలకు లోకేష్ కోరారు. దీనికి కేంద్రమంత్రి చిరాగ్ పాశ్వాన్ స్పందిస్తూ? ఏపీలో ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమ అభివృద్ధికి పూర్తిస్థాయి సహకారం అందిస్తాం. తిరుపతి ట్రిపుల్ ఐటీలో ఫుడ్ ప్రాసెసింగ్ ఇంక్యుబేషన్ సెంటర్ ప్రారంభోత్సవానికి నేను ఏపీకి వస్తున్నాను. జులై 11, 12 తేదీల్లో రాయలసీమ పర్యటనకు వస్తున్నా. మీరు కూడా వస్తే క్షేత్ర స్థాయిలో పర్యటించి ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల ఏర్పాటుకు గల అవకాశాలపై అధ్యయనం చేద్దాం. అన్నదాతలకు మేలు చేసేందుకు ప్రధాని మోడీ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం కృషిచేస్తుందని చెప్పారు. యువగళం పాదయాత్ర అనుభవాలతో రూపొందించిన యువగళం పుస్తకాన్ని ఈ సందర్భంగా చిరాగ్ పాశ్వాన్ కు మంత్రి నారా లోకేష్ అందించారు..

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
గురువారం19 జూన్ 2025

# యోగాతో ఆధ్యాత్మిక, మానసిక, శారీరక ఆరోగ్యం సిద్ధిస్తుంది

**-జీవితంలో ఎదురయ్యే ఆటుపోట్లను ఎదుర్కోవచ్చు.-జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.**



**ఆంధ్ర ప్రగతి అహోబిలం/నంద్యాల జిల్లా, జూన్ 18:** ప్రతిరోజు యోగా చేయడం వల్ల ఆధ్యాత్మిక, మానసిక, శారీరక ఆరోగ్యం సిద్ధిస్తుందని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి పేర్కొన్నారు. బుధవారం అహోబిలం పుణ్యక్షేత్ర ప్రాంగణంలో 2000 మందిచే నిర్వహించిన 2025 యోగాంధ్ర కార్యక్రమాన్ని కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్ లు జ్యోతి వెలిగించి ప్రారంభించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోన్న యోగాంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ యోగ క్రియలు ఆచరించి ఆధ్యాత్మిక, మానసిక, శారీరక ఆరోగ్యాన్ని పొందాలని సూచించారు. మన దేశంలో పుట్టిన యోగాను175 దేశాల్లో అవలంబిస్తున్నారన్నారు. ప్రపంచ వ్యాప్తంగా యోగాకు మరింత ప్రాచుర్యం వచ్చేలా రాష్ట్ర ముఖ్యమంత్రి నెల రోజులపాటు యోగాకు సంబంధించి అనేక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతోందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని ప్రముఖ పర్యాటక ప్రదేశాలైన శ్రీశైలం, మహానంది, బెలుం గుహలు, అహోబిలంలలో నిర్వహించడం జరిగిందన్నారు. గురువారం రోజు పచ్చర్ల జంగిల్ క్యాంప్ లో కూడా యోగ కార్యక్రమాలు నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని టేక్కె మార్కెట్ యార్డులో 5200 మంది ప్రభుత్వ ఉద్యోగులందరిచే థిమాటిక్ యోగాను కూడా విజయవంతంగా పూర్తి చేసామన్నారు.ఈ నెల 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పెద్ద ఎత్తున జరుపుకుంటున్న నేపథ్యంలో...జిల్లాలో 7.60 లక్షల మంది యోగా దినోత్సవంలో పాల్గొనడానికి యోగాంధ్ర యాప్ లో నమోదు చేసుకోవడం జరిగిందన్నారు. యోగాంధ్ర యాప్ లో నమోదైన వ్యక్తులు గ్రామ, వార్డు సచివాలయ, మండల, జిల్లా స్థాయిల్లో గుర్తించిన 5 వేల ప్రదేశాల్లో యోగాంధ్ర కార్యక్రమాలు నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఇందుకోసం 5 వేల మంది యోగ శిక్షకులను తయారుచేసి వారి ద్వారా యోగాసనాలు నేర్పించడం జరుగుతోందన్నారు. మానవ దైనందిన జీవితంలో ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కోవాల్సి ఉంటుందని వాటిని పూర్తి స్థాయిలో అధిగమించేందుకు యోగ ద్వారానే సాధ్యమై మానసిక ధైర్యం సమకూరే అవకాశం ఉంటుందన్నారు. యోగా పోటీలకు సంబంధించి గ్రామ, మండల, జిల్లా స్థాయిలో పూర్తి చేసుకొని రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారని కలెక్టర్ తెలిపారు. జిల్లా కీర్తిని రాష్ట్ర స్థాయిలో



ప్రదర్శించిన బనగానపల్లె టీం వారు చేసిన యోగ స్కిట్ కు బహుమతి రావడంతో పాటు యోగ కార్యక్రమాలకు సంబంధించిన వీడియోకు ప్రథమ బహుమతి సాధించడం జరిగిందన్నారు. ఇంత పెద్ద ఎత్తున యోగ శిక్షణ ఇచ్చిన పతంజలి, రామకృష్ణ మిషన్, నేచర్ గురువులు చక్కగా యోగాలో శిక్షణ ఇచ్చిన యోగ గురువులకు, కార్యక్రమంలో పాల్గొన్న అందరికీ కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు. జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పెద్దఎత్తున నెల రోజుల పాటు యోగాంధ్ర కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించుకున్నామన్నారు. యోగాంధ్ర యాప్ లో నమోదు చేసుకున్న వ్యక్తులందరూ ఈ నెల 21వ తేదీన నిర్వహించే అంతర్జాతీయ యోగా దినోత్సవంలో పాల్గొనాలని జెసి సూచించారు. అహోబిలంలో నిర్వహించిన యోగా కార్యక్రమంలో పాల్గొన్న దేవస్థాన సిబ్బందికి అధికారులకు జెసి కృతజ్ఞతలు తెలిపారు.




అంతకుముందు యోగా చైతన్యమండలి గురువు దామోదర్ కుమార్ రెడ్డి, వారి బృంద సభ్యులు యోగాంధ్ర కార్యక్రమంలో వృక్షాసనము, వక్రాసనము, సేతు బంధాసనం, తాడాసనం, ఉత్తాన పాదాసనము, పవనముక్తాసనము, అర్థ చక్రాసనం, శలభాసనము, ఉష్ట్రాసనం, పాదహస్తాసనము, దండాసనము మొదలైన ఆసనాలను వేయించారు. అలాగే క పా ల బ, ా తి , అనులోమ విలోమ, శీతలి, భ్రామరి మొదలైన విధానాలతో ప్రాణాయామం చేయించారు. ఈ కార్యక్రమంలో అహోబిల దేవస్థానం సీఈఓ సౌందర్య రాజన్, ఆలయ ప్రధాన పూజారి రమేష్, నంద్యాల ఆర్డిఓ విశ్వనాథ్, డీఎంహెచ్ఓ వెంకటరమణ, ఆయుష్ సీనియర్ మెడికల్ అధికారి యశోధర, అన్ని శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగులు, దేవస్థాన సిబ్బంది, తదితరులు యోగాంధ్ర కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.

# ప్రజలకు నేనున్నానంటూ భరోసానిస్తున్న ఎన్ఎండి ఫిరోజ్

-ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారుల ఇళ్ళకు ఫిరోజ్.

-చెక్కులు అందిస్తూ..సహాయ నిధిని వివరిస్తూ.

-వార్డుల్లో ఫిరోజ్ కు ఘన స్వాగతం.

-వార్డుల్లో కార్యకర్తలతో ముచ్చటిస్తూ.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 18:** నంద్యాలలో ఎవరో వస్తారు.. ఏదో చేస్తారంటూ గతంలో ప్రజలు వేచి చూడకుండా తమ సమస్యల పరిష్కారానికి నడుం బిగిస్తున్న ఘటనలను చూసాం. నంద్యాల జిల్లాలోని నంద్యాల నియోజకవర్గంలో మంత్రి ఫరూక్ తనయుడు ఎన్ఎండీ ఫిరోజ్ ప్రజలకు నేనున్నానంటూ భరోసా కల్పిస్తున్నారు. ప్రజలు ఆపద సమయాల్లో అందించే మెడికల్ రీయబర్స్మెంట్ ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారుల ఇళ్ళకు నేరుగా వెళ్తున్నారు. మంత్రి ఫరూక్ అభ్యర్థనతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అందించే చెక్కులను అందిస్తూ సహాయ నిధి అపన్న హస్తాన్ని వివరిస్తున్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధిని అందించే క్రమంలో వార్డులోకి వెళ్లినప్పుడు ఆయా వార్డు నాయకులు, కార్యకర్తలతో ముచ్చటిస్తున్నారు.

ఎన్ఎండి ఫిరోజ్ కు వార్డుల్లో టీడీపీ శ్రేణులు ఘన స్వాగతం పలుకుతున్నారు. నంద్యాల నియోజకవర్గంలో తాజాగా ముఖ్యమంత్రి సహాయ నిధి కింద 37 మంది లబ్ధిదారులకు సుమారు రూ.30 లక్షల నిధులు మంజూరయ్యాయి. నంద్యాల పట్టణంలోని పలు వార్డుల్లోని లబ్ధిదారుల ఇళ్ళకు నేరుగా వెళ్లి చెక్కులను అందజేస్తున్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి పథకాన్ని వివరిస్తున్నారు. పార్టీలకు అతీతంగా ముఖ్యమంత్రి ఆపదలో ఉన్న ప్రజలకు అందిస్తున్న అంశాన్ని తెలియజేస్తున్నారు. గత రెండు రోజుల నుంచి రూ.18.36 లక్షలను 25 మంది లబ్ధిదారులకు అందజేశారు. అదే సమయంలో ఆ వార్డుల్లో పర్యటించి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకుంటున్నారు. ఎన్ ఎండి ఫిరోజ్ లబ్ధిదారులతో నేరుగా మాట్లాడుతున్నారు. కూటమి ప్రభుత్వం అనారోగ్యంతో వైద్యం చేయించుకున్న లబ్ధిదారులకు ఆర్థికంగా ఆదుకునేందుకు సహాయ నిధిని అందిస్తున్నట్లు వివరిస్తున్నారు. పర్యటనలో ప్రజలు తెలియజేసే సమస్యలను పరిష్కరించేందుకు అధికారులతో మాట్లాడుతున్నారు. బుధవారం నంద్యాల రూరల్ మరియు గోస్పాడు మండల ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందించనున్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధిని అందిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, మంత్రి ఫరూక్తో పాటు ఫిరోజ్కు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

ఆయన వెంట కౌన్సిలర్ శ్రీదేవి, ఇగ్బాల్, జయప్రకాష్, ఖాదర్, వీరసింహారెడ్డి, తిమ్మయ్య, భాస్కర్, ఆహమ్మద్ హుస్సేన్, వెంకటసుబ్బయ్య, సాయినాథ్, జాకీర్, జిలాని, దస్తగిరి, జనసేన నాయకులు నాగేష్, జాకీర్, అబ్జల్బాష, షైలాబ్, కృపాకర్, బుగ్గరాముడు, శివనాగిరెడ్డి, పిల్లి వెంకట్, మద్దయ్య, కిరణ్, తదితరులు ఉన్నారు.

# క్రిస్టల్ ఫర్నిటెక్ షాప్ ను ప్రారంభించిన ఎన్ఎండి ఫిరోజ్.



**ఆంధ్రప్రదేశ్ నంద్యాల జూన్ 18:** నంద్యాల పద్మావతి నగర్ లో గల శ్రీ కృష్ణ మందిరం వద్ద క్రిస్టల్ ఫర్నిటెక్ షాప్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిధులుగా తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ హైదరాబాద్ నగరానికి ఎక్కడ




తగ్గకుండా అత్యాధునిక ఫర్నిచర్ పరికరాలతో నంద్యాల ప్రజలకు నాణ్యమైన ఫర్నిచర్ అందుబాటులోకి తీసుకురావడం ఎంతో సంతోషకరమైన విషయమన్నారు. నంద్యాల ప్రజలు ఈ సదావకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరుతూ నిర్వాహకులు షేక్ షబ్బీర్ కు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఢిల్లీలో మంత్రి నారా లోకేష్ వెంట ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 18:** ఢిల్లీ పర్యటనలో భాగంగా బుధవారం రాష్ట్ర మంత్రి నారా లోకేష్ భారత ఉపరాష్ట్రపతి జగదీఫ్ దంఖర్, కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా, కేంద్ర ఆహార శుద్ధి, పరిశ్రమలశాఖ మంత్రి చిరాగ్ పాశ్వాన్ , కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేందర్ ప్రదాన్, కేంద్ర న్యాయ శాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్ లను కలిశారు. మంత్రి నారా లోకేష్ వెంట కేంద్ర మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, లోకసభ టీడీపీ ఫ్లోర్ లీడర్ లావు శ్రీకృష్ణదేవరాయులుతో పాటు టీడీపీ ఎంపీలు మాగుంట శ్రీనివాసరెడ్డి, తదితర టీడీపీ ఎంపీలు,నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి ఉన్నారు. ఈ రోజు ఉదయం నుంచి రాత్రి వరకు మంత్రి నారా లోకేష్ ఢిల్లీలో టీడీపీ కేంద్ర మంత్రులు, టీడీపీ ఎంపీ లతో బిజీ బిజీగా పర్యటన చేసి ఆంధ్రప్రదేశ్ కు కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధుల విడుదలకు సహకరించాలని కేంద్ర మంత్రులను కోరుతూ రాష్ట్రంలో ఉమ్మడి ప్రభుత్వం ఏడాది పాలన విజయాలు, అమరావతి పనుల పురోగతిని, యువగళం పాదయాత్ర అనుభవాల పుస్తకంను మంత్రి నారా లోకేష్ ఉపరాష్ట్రపతికి అందించి వివరించినట్లు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి చెప్పారు.

# తల్లికి వందనం అమలుతో వైసిపి నేతలకు నిద్ర పట్టడం లేదు.

**కూటమి ప్రభుత్వంపై వైసీపీ దుష్ప్రచారం.**

**కూటమి ప్రభుత్వం 67లక్షల బిడ్డలకు ఇచ్చింది.**

**2029 ఎన్నికల్లో జగన్ కు జీరో సీట్ల.**

**ఎమ్మెల్యే డాక్టర్ బీవీ. జయనాగేశ్వర్ రెడ్డి.**





**ఆంధ్రప్రగతి ఎమ్మిగనూరు జూన్ 18:** ఉనికి కోసం ప్రజలను మభ్యపెట్టే విధంగా వ్యవహరిస్తున్న మాజీ సీఎం జగన్ కు 2029 ఎన్నికల్లో జగన్ కు ఒక్క సీటు కూడా రాదని, తల్లికి వందనం అమలుతో వైసిపి నేతలకు నిద్ర పట్టడం లేదని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ. జయనాగేశ్వర్ రెడ్డి అన్నారు. ఎమ్మిగనూరు పట్టణంలోని కుర్ని కళ్యాణ మండపంలో జనసేన నియోజకవర్గ ఇంచార్జి రేఖగౌడ్ తో కలిసి ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి గారు విలేఖర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ముందుగా సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ ల చిత్రపటాలకు పాలభిషకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగన్ అమ్మ ఒడి కేవలం ఒక బిడ్డకు ఇస్తే, కూటమి ప్రభుత్వం ఎంత మంది పిల్లలు ఉన్న అంతమంది బిడ్డలకు రాష్ట్రంలో దాదాపు 67 లక్షల మంది తల్లుల ఖాతాలో రూ.13 వేల రూపాయలు జమ చేసిన ఘనత సీఎం చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు. వైసీపీ పాలనలో విద్యా వ్యవస్థను నాశనం చేసిందని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తుంటే వైసిపి నేతలకు నిద్ర పట్టడం లేదన్నారు. బిడ్డల భవిష్యత్తు కోసం కూటమి ప్రభుత్వం మంచి నిర్ణయాలతో ముందుకు పోతుంటే, వైసిపి కేవలం తప్పుడు ప్రచారం చేసుకుని ఉనికి కాపాడుకుంటుందన్నారు. గతంలో వైసిపి అమ్మ ఒడి రూ 13 వేలు వేసిన సమయంలో 2 వేలు ఎవరి జేబులో పోయాయని ప్రశ్నించారు. పాఠశాలల అభివృద్ధి కొరకు ప్రభుత్వం 15వేలలో 2 వేల రూపాయలు కేటాయిస్తే దాన్ని వైసిపి తప్పుడు ప్రచారం చేయడం మంచి పద్ధతి కాదన్నారు. వైసీపీ చెడు ప్రచారం చేస్తున్న దాన్ని కూటమి నాయకులు తిప్పి కొట్టేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఆడబిడ్డ నిధి, అన్నదాత సుఖీభవ, ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం పథకాలు వరుసగా అమలు చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు కూటమి నేతలు పాల్గొన్నారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# రాయితీపై వ్యవసాయ యంత్ర పరికరాల పంపిణీ.

**-964 మంది చిన్న, సన్న కార రైతులకు రూ.1.99 కోట్లు రాయితీ విడుదల.**

**-రైతులు పండించిన పంటకు ధర నిర్ణయించే స్థాయికి ఎదగాలి. -జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.**










**ఆంధ్ర ప్రగతి నంద్యాల, జూన్ 18:** వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద జిల్లాలో 964 మంది చిన్న, సన్నకారు రైతులకు రూ.1.99 కోట్ల వ్యవసాయ పరికరాల రాయితీని విడుదల చేసినట్లు జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి తెలిపారు. బుధవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో "వ్యవసాయ యాంత్రీకరణ సబ్-మిషన్ ఆన్ అగ్రికల్చరల్ మెకనైజేషన్ పథకం కింద వ్యవసాయ యంత్ర పరికరాల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ, సహాయ వ్యవసాయ అధికారులు, మండల వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద జిల్లాలో అర్హులైన 964 మంది చిన్న, సన్నకారు రైతులకు రూ.1.99 కోట్ల వ్యవసాయ పరికరాల రాయితీని విడుదల చేసామన్నారు. సాగు నీటి లభ్యత, నల్లరేగడి భూములు జిల్లాలో అధికంగా ఉన్నాయని రైతులు అవసరమైన మేరకే నీటిని వినియోగించాలన్నారు. అధికంగా నీటిని వాడటం, మోతాదుకు మించి పురుగుల మందులు వాడకం ద్వారా భూమిలో ఉన్న పోషకాలు నశించి నిస్సారవంతమై దిగుబడి తగ్గే అవకాశం ఉందన్నారు. ఇందుకు ప్రత్యామ్నాయంగా రైతులు సేంద్రీయ పద్ధతులు, పంట మార్పిడి, మిశ్రమ పంటలను వేసుకోవాలని సూచించారు. తద్వారా భూమిలో సూక్ష్మ పోషకాలు తిరిగి సమకూరి పంట దిగుబడి పెరిగే అవకాశం ఉందన్నారు. అలాగే వ్యవసాయానికి సాంకేతికతను జోడిస్తూ డ్రోన్స్ వినియోగించడం ద్వారా సమయాన్ని ఆదా చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. జిల్లాలో బిపిటి నంద్యాల సన్న వరి రకం పండిస్తున్న సందర్భంగా రైతులు తొందరపడి విక్రయించకుండా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన ధర వచ్చే వరకు నిల్వ ఉంచుకునేలా చూడాలన్నారు. అందుకు మార్కెటింగ్ శాఖ వారి సహకారంతో 145 గోడౌన్లు ఏర్పాటు చేయడం జరిగిందని వాటికి అవసరమైన రహదారి, మౌలిక సదుపాయాలు కూడా ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. గిడ్డంగులలో పండించిన పంటలను నిల్వ చేసుకోవడం ద్వారా రానున్న రోజుల్లో మంచి ధర రావడం జరుగుతుందన్నారు. రైతులు అందరూ ఒకే పంట వేయకుండా వాతావరణ పరిస్థితులకు అణుగుణంగా పంటలు వేసుకోవాలని సూచించారు. రానున్న రోజుల్లో నంద్యాల రకం యాపిల్ పండు కూడా మార్కెట్లోకి వచ్చే అవకాశం వుందన్నారు.

జపాన్ దేశంలో పండించే మియా జాకీ అనే మామిడి పండు అక్కడి వాతావరణ పరిస్థితులకు చెట్టుకు ఆరు పండ్లు కాస్తే, అదే చెట్టును జిల్లాలో వేయగా ఇక్కడి వాతావరణ పరిస్థితులకు వంద పండ్లు కాయడం జరుగుతోందన్నారు. శాస్త్రవేత్తల సలహాలు, సూచనలు, మెలకువలను రైతులు పాటిస్తూ పండించిన పంటకు వారే ధరను నిర్ణయించే స్థాయికి ఎదగాలని కలెక్టర్ తెలిపారు. రైతులకు అవసరమైన కోల్డ్ స్టోరేజ్స్, గోడౌన్లు నాబార్డు, హార్టికల్చర్ వారి సహకారంతో ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. రైతులు యంత్ర పరికరాలను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లాలో ఎరువుల కొరత లేనప్పటికీ మోతాదుకు మించి వినియోగించకుండా చూడాలన్నారు. కల్తీ, నకిలీ విత్తనాల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలన్నారు.

జిల్లాలో లక్ష మంది కౌలు రైతులు ఉన్నారని, ఈ ఏడాది 30 వేల మంది రైతులకు సీసీ కార్డులు మంజూరు చేయాలని ప్రభుత్వం లక్ష్యాన్ని నిర్దేశించిందని ఈ మేరకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. కౌలుదారులకు ఇచ్చే సిసిఆర్సి కార్డులు 11 నెలలు చెల్లుబాటులో ఉంటుందన్నారు. కౌలు రైతులందరికీ పండించిన పంట ఆధారంగా రుణాలు మంజూరు చేయాలని బ్యాంకర్లను ఆదేశించామన్నారు. ఈ సంవత్సరం అదనంగా 20 శాతం రుణాలు మంజూరు చేసేలా ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. జిల్లాలో ఎక్కువ శాతం వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ నుండి నివేదిక రావడం జరిగిందన్నారు. అందుకు రైతులు విపత్కార పరిస్థితులు వచ్చిన కాపాడుకోవడంతో పాటు ఏ పంట వేయాలి అనే విషయాలపై రైతులు అవగాహన కలిగి ఉండాలన్నారు. పంట పొలాలను ఖాళీగా ఉంచకుండా ఏదో ఒక పంట వేయాలని కలెక్టర్ రైతులకు సూచించారు. అదేవిధంగా రైతు కుటుంబాల సంక్షేమానికి సహాయ సహకారాలు జిల్లా యంత్రాంగం వైపు అందజేయడంతో పాటు రైతుల సమస్యలను రాష్ట్రానికి వివరించేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. అనంతరం 964 మంది చిన్న, సన్న కార రైతులకు వ్యవసాయ పరికరాల రాయితీ రూ.1.99 లక్షలు విడుదలకు సంబంధించిన చెక్కును రైతులకు అందజేశారు. అదే విధంగా పిజిఆర్ఎస్ హాల్ ఆవరణంలో ఏర్పాటు చేసిన వ్యవసాయ యంత్రాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అంతకుముందు వ్యవసాయానికి అవసరమైన పనిముట్లు, సాంకేతికత పరంగా అవసరమైన సహాయ సహకారాల గురించి రైతులు వ్యవసాయ అధికారులను వివరించారు.

# ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు.

**-మండల విద్యాశాఖ అధికారి రామసుబ్బయ్య..**



**ఆంధ్ర ప్రగతి మహానంది జూన్ 18:** ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను ప్రభుత్వం తీర్చిదిద్దుతోందని మండల విద్యాశాఖ అధికారి రామసుబ్బయ్య పేర్కొన్నారు. బుధవారం మహానంది మండలం ఆర్ ఎస్ గాజుల పల్లె గ్రామంలోని ఎంపీ యూపీ పాఠశాలలోని విద్యార్థులందరికీ జనసేన పార్టీ నాయకులు నల్లబోతుల మల్లికార్జున ఆధ్వర్యంలో నోట్ బుక్స్,స్టేషనరీ ఉచితంగా పంపిణీ చేశారు.అనంతరం జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి, రక్తదానం చేశారు. అదేవిధంగా జనసేన, టీడీపి నాయకులను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. మండల విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ.. విద్యార్థులు చక్కగా చదువుకొని, మంచి భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు మంచి విద్య, ఉచితంగా పాఠ్య పుస్తకాలు, యూనిఫారమ్స్ అందిస్తూ, నాణ్యమైన భోజనం సమకూరుస్తున్నామన్నారు. పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని తల్లిదండ్రులకు సూచించారు. జనసేన నాయకుడు నల్లపోతుల మల్లికార్జున మాట్లాడుతూ..గత ఐదు సంవత్సరాల నుండి ఎంపీ యూపీ స్కూల్ నందు 1వ తరగతి నుంచి 5 వ తరగతి, విద్యార్థిని విద్యార్థులకు పుస్తకాలు, స్టేషనరి అందించడం జరుగుతుందని, అందులో భాగంగా ఈ విద్యా సంవత్సరం కుడా విద్యార్థులకు పుస్తకాలు, స్టేషనరి అందించడం జరిగిందన్నారు. పాఠశాల అభివృద్ధికి ఎల్లప్పుడూ జనసేన పార్టీ తోడుగా ఉంటుందని తెలిపారు. విద్యార్థులు బాగా చదివి బంగారం లాంటి భవిష్యత్తుకు బాటలు వేసుకుని అత్యున్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. తెలుగుదేశం పార్టీ మండల క్లస్టర్ ఇంచార్జి నరాల చంద్రమౌళీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో సౌకర్యాలు ప్రైవేట్ పాఠశాలల కంటే చక్కగా ఉన్నాయని, ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్నత విద్యావంతులైన శిక్షణ పొందిన ఉపాధ్యాయులు ఉన్నారని గుర్తు చేశారు. విద్యార్థులకు మంచి విద్యను అందించడం జరుగుతుందన్నారు. జనసేన మండల అధ్యక్షుడు రామయ్య మాట్లాడుతూ..రక్తదానం మరొకరి జీవితానికి వెలుగులు నింపుతుందని, రక్తదానం చేయండి ప్రాణదాతలు కండని,అత్యవసర సమయాల్లో ప్రాణాలను తిరిగి తెచ్చే రక్తాన్ని దానంగా ఇవ్వడం మహాదానమని, రక్తదానం మరొకరికి ప్రాణ దానమని, అత్యవసర సమయాల్లో ప్రాణాలను కాపాడుతుందన్నారు. ఒక వ్యక్తి పది మంది ప్రాణాలు కాపాడే అద్భుత అవకాశం రక్తదానం వల్ల లభిస్తుందన్నారు. ప్రతి ఒక్కరు రక్తదానం చేసి ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారిని ఆదుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన పార్టీ నాయకులు విజయ్,బాసం రాముడు గౌడ్, ఉల్లి మధు, మిద్దె శివ, పాశం శ్రీనివాసులు,కిరణ్, కొండమామల చక్రపాణి,అశోక్ కుమార్, శ్రీరాములు, శాలు భాష, మహేశ్, ప్రసాద్, కళ్యాణ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మసాక్షాత్కారానికి తపస్సే సాధనం.

**ఘనంగా ప్రారంభమైన శ్రీ రాజయోగానంద స్వామి ఆరాధనా మహోత్సవాలు.**



**ఆంధ్ర ప్రగతి ఆస్పరి జూన్ 18:** ఆత్మసాక్షాత్కారానికి తపస్సే సాధనమని, బ్రహ్మ జిజ్ఞాసయే మోక్షానికి కారణమని చాగలమర్రి వేదాంత ఫౌండేషన్ శ్రీ శివ రామానందాశ్రమ పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ అభినవ శంకరానందగిరి స్వామీజీ అన్నారు. ఆస్పరి మండలం, జోహరాపురం గ్రామంలోని శ్రీశ్రీశ్రీ రాజయోగానంద స్వామి వారి 43వ ఆరాధనా మహోత్సవాల్లో భాగంగా మూడు రోజుల వేదాంత సభలు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమాలకు అనేక జిల్లాల నుండి వివిధ పీఠాధిపతులు, మఠాధిపతులు పాల్గొని అనుగ్రహ భాషను చేశారు. మొదటిరోజు ప్రవచనంలో భాగంగా ఉరవకొండ గవిమఠం పీఠాధిపతులు శ్రీ కరి బసవ రాజేంద్ర మహాస్వామి వారు, మహానంది శ్రీ శంకరనంద స్వామి ఆశ్రమం పీఠాధిపతులు శ్రీ నిత్యానంద భారతి స్వామి, మడకశిర రాధాకృష్ణ గీతా ఆశ్రమం నిర్వాహకులు శ్రీ శివానంద స్వామి, రాయదుర్గం శ్రీ రాజ విద్యానంద ఆశ్రమం పీఠాధిపతులు శ్రీ వాసుదేవానంద సరస్వతి స్వామి, విశాఖపట్నం అనాదీశ్వరాశ్రమం నిర్వాహకురాలు స్వామిని శివానంద మాతాజీ మొదటిరోజు బ్రహ్మసూత్రాలపై విశిష్ట ప్రవచనం అందించారు. కార్యక్రమ ప్రారంభానికి ముందు గోపూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్య నిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, ఆశ్రమ నిర్వాహకులు శ్రీ శ్రీనివాసాచార్యులు, వివిధ ప్రాంతాల నుండి ఆశ్రమ శిష్య బృందం, భక్తులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహ పనులు ప్రారంభించకపోవడం దారుణం.

**- నంద్యాల మున్సిపాలిటీ పరిధిలో అంబేద్కర్ విగ్రహానికి శంకుస్థాపన చేసి ఇప్పటివరకు పని మొదలు పెట్టకపోవడం అంబేద్కర్ ని అవమానించడమే,**

**- సోషల్ డెమొక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా నంద్యాల అసెంబ్లీ నాయకులు**





**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 18:** నంద్యాల మున్సిపాలిటీలోని అంబేద్కర్ విగ్రహానికి శంకుస్థాపన చేసిన స్థలాన్ని సందర్శించి, అక్కడ ఇంతవరకు అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టకు పనులు ప్రారంభం కాకపోవడాన్ని తీవ్రంగా ఖండించారు. నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎజాస్ హుస్సేన్ మాట్లాడుతూ.. నంద్యాల పట్టణంలోని ప్రజా సంఘాలు, దళిత సంఘాలు, వివిధ పార్టీల నాయకుల డిమాండ్ మేరకు ఏప్రిల్ 14వ తేదీన న్యాయశాఖ మంత్రి ఎన్ ఎండి ఫరూక్,నంద్యాల జిల్లా కలెక్టర్, నంద్యాల మున్సిపల్ కమిషనర్ అక్కడ అంబేద్కర్ విగ్రహానికి శంకుస్థాపన చేయడం జరిగింది. శంకుస్థాపన చేసి రెండు నెలలు పూర్తయినా కూడా ఇంతవరకు అక్కడ ఒక ఇటుక కూడా వేయకపోవడం చాలా బాధాకరమని ఈ చర్య ద్వారా భారత దేశ మొదటి న్యాయశాఖ మంత్రి అంబేద్కర్ ని అవమానించడమే అని పేర్కొన్నారు. గతంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నంద్యాల పర్యటనకు విచ్చేస్తున్నారని సందర్భంగా హడావుడిగా కోటీ 70 లక్షలు నంద్యాల మున్సిపాలిటీ లో శాంక్షన్ చేయించుకుని ఆయనకు స్వాగతం పలకాలని ఏర్పాటు చేసి ,అందులో కొంత సొమ్మును కూడా ఖర్చు చేయడం హడావుడిగా జరిగింది. కానీ అదే అంబేద్కర్ విగ్రహానికి ఇంతవరకు పనులు ప్రారంభించకపోవడం చాలా హేయమైన చర్య అని, నంద్యాల మున్సిపాలిటీ అధికారుల నిర్లక్ష్యానికి పరాకాష్ట అని చెప్పారు. వెంటనే అక్కడ పనులు ప్రారంభించి అంబేద్కర్ విగ్రహానికి పూర్తి చేయాలని లేని పక్షంలో అక్కడ ఎస్ డి పి ఐ నే అంబేద్కర్ విగ్రహాన్ని తీసుకువచ్చి పెడుతుందని హెచ్చరించారు.నంద్యాల అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి మక్బూల్ బాషా మాట్లాడుతూ ప్రభుత్వం మరియు నంద్యాల మున్సిపాలిటీ అధికారులు వెంటనే స్పందించి అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి నంద్యాల పట్టణ ప్రజలకు అంకితం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నంద్యాల అసెంబ్లీ ఉపాధ్యక్షులు మాజీద్ ఖాన్ గారు ,జిల్లా కార్యదర్శి సుల్తాన్ గారు, కరిముల్లా గారు, అసెంబ్లీ నాయకులు సులేమాన్, అత్తర్ హుస్సేన్, నూరుల్లా, మొహమ్మద్ అలీ,సోహెల్, ముజీబ్, సాబీర్, ఖాదర్, ఖాజా హుస్సేన్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# నంద్యాల వాసి షేక్ జాఫర్ షరీఫ్ ని ఘనంగా సన్మానించిన ఎన్ ఎండి .ఫిరోజ్.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 18:** దేశ రక్షణలో భాగంగా పాకిస్తాన్ ఉగ్రముఖలకు తగిన గుణపాఠం నేర్పించేందుకు ఆపరేషన్ సింధూర్ కమాండ్ కంట్రోల్ రూం నందు అపురూపమైన సేవలందించిన నంద్యాల వాసి షేక్ జాఫర్ షరీఫ్ ని తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ ఎండి ఫిరోజ్ ఘనంగా సన్మానించారు.ఈ సందర్బంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ నంద్యాలకు చెందిన షేక్ జాఫర్ షరీఫ్ గారు భారత సైన్యంలో ఆర్.ఎచ్.ఎం - టెక్నికల్ ఇన్ స్ట్రక్టర్ - కంట్రోల్ %ఽ% రిపోర్టింగ్ విభాగంలో 2006 నుండి పనిచేస్తున్న జాఫర్ గారు, గత 20 సంవత్సరాలలో తన సాంకేతిక నైపుణ్యంతో విశేషంగా సేవలందించారన్నారు.అదే విధంగా ఆధునిక వాయుసేన వ్యవస్థలపై లోతైన పరిజ్ఞానం ఉన్న ఆయన, ఇటీవల నిర్వహించిన "ఆపరేషన్ సింధూర్" లో భాగంగా వెస్ట్రాన్ కమాండ్ - ఆపరేషన్ రూమ్, చండీమందిర్, చండీగఢ్ వద్ద కీలకపాత్ర పోషించారు. ఆయన సేవలను గుర్తించి, 2025 మే 13న ఆయనకు మేన్ ఇన్ డిస్పాచ్ - ఆపరేషన్ సింధూర్ మేడల్ ను మేజర్ జనరల్ అర్జున్ సింగ్ రాథోడ్ చేతులా మీదుగా స్వీకరించడం జరిగిందన్నారు.అదేవిధంగా అల్ ఇండియా టెక్నికల్ ఇన్ స్ట్రక్టర్స్ కాంపిటీషన్ లో 400 మంది సభ్యుల్లో ప్రథమ బహుమతిని కూడా సాధించడం నంద్యాల వాసులందరికీ గర్వ కారణమని తెలిపారు. నంద్యాలకు చెందిన అన్ని రంగాల్లో వృద్ధి సాధిస్తూ ముందుకు వెళ్తున్నారని, దేశ సేవలో కూడ నంద్యాల వాసి పాలుపంచుకోవడం నంద్యాల వాసులందరికి ఆదర్శంగా నిలిచారన్నారు. యావత్తు దేశం సైనుకుల త్యాగాలకు రుణపడి ఉందని, వారి సేవలను ఇంతలా కొనియాడినా తక్కువే అని ఈ సందర్బంగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది రావినూతల దుర్గాప్రసాద్,జాఫర్ తండ్రి షేక్ జబ్బార్, విశ్వనాథ్, నందలాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఈవో చొరవతో ప్రధాన కార్యాలయం పేరుతో వసూళ్లు వెనక్కి.





**ఆంధ్ర ప్రగతి మహానంది జూన్ 18:** మహానంది దేవస్థానం ఈవో నల్ల కాల్వ శ్రీనివాసరెడ్డి చొరవతో రాష్ట్ర దేవాదాయ శాఖ ప్రధాన కార్యాలయం పేరుతో అక్రమ వసూలు చేసిన నిధులు వెనక్కి వచ్చినట్లు విశ్వసనీయ సమాచారం. మహానంది దేవస్థానంలో పనిచేస్తున్న దాదాపు 82 మంది ఏజెన్సీ సిబ్బంది నుండి దేవాదాయ శాఖ అనుమతి లేకుండా జీతభత్యాల్లో కోత విధించారు అనే సమాచారం పై విచారణ జరిపి స్థానిక ఆలయ అధికారి నల్ల కాలువ శ్రీనివాసరెడ్డి చర్యలు తీసుకోవడంతో కాంట్రాక్టర్ దిగివచ్చి నిబంధనలకు విరుద్ధంగా ఏజెన్సీ సిబ్బంది జీతభత్యాల నుండి డ్రా చేసుకున్న మొత్తాన్ని తిరిగి ఏజెన్సీ సిబ్బంది. ఖాతాల్లో విడతలవారీగా జమ చేస్తున్నట్లు తెలుస్తుంది. దీంతో ఏజెన్సీ సిబ్బంది దేవస్థాన ఈవో నల్ల కాల్వ శ్రీనివాస రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. ఈవో చర్యలపై సర్వత్ర ఆలయ ఏజెన్సీ ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# విద్యార్థులకు నోట్ బుక్స్, బ్యాగులు,దుస్తులు, పంపిణీ చేసిన తాటికొండ బుగ్గ రాముడు.






**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 18:**
నంద్యాల పట్టణంలోని 38వ వార్డు పరిధిలో ఉన్న ప్రాధమిక ఉన్నత ఉర్దూ పాఠశాల నందు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్,నంద్యాల ఎమ్మెల్యే రాష్ట్ర న్యాయ,మైనార్టీ శాఖ మంత్రి ఎన్ ఎం డి.ఫరూక్, నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్,రాష్ట్ర యువ నాయకుడు ఎన్ ఎండి.ఫయాజ్ సహకారంతో చిన్నారులకు నోట్ బుక్స్,బ్యాగులు, దుస్తులు మరియు జామెంట్రీ బాక్స్ లు వైయస్సార్ నగర్ 38వ వార్డు టిడిపి ఇన్చార్జ్ తాటికొండ బుగ్గ రాముడు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా 38వ వార్డు ఇంచార్జ్ తాటికొండ బుగ్గ రాముడు మాట్లాడుతూ..38 వార్డ్ వైయస్సార్ నగర్ లో ఉన్నటువంటి ప్రాధమిక ఉన్నత ఉర్దూ పాఠశాల సందర్శించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్ మాస్టర్ జానీ సూచనల మేరకు పాఠశాలలో కుర్చీలు లేకపోవడంతో తమ దృష్టికి తీసుకురావడం జరిగిందని వెంటనే పాఠశాలలో తమ సొంత నిధులతో 10 కుర్చీలను ఏర్పాటు చేయడం జరుగుతుందని, అలాగే విద్యార్థులు చిన్నారులకు చదుకొనుటకు కావలసిన సంబంధిత వస్తువులు తమవంతు సహకారం ఎల్లప్పుడు అందించడం జరుగిందని,అన్నారు. అదేవిధంగా విద్యార్థులు క్రమశిక్షణ కలిగి చిన్నప్పటి నుంచే చక్కగా చదువుకున్నట్లయితే మంచి భవిష్యత్తు ఉంటుందని మరియు చదువు ద్వారా గొప్ప ప్రయోజకులు అవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో తాటికొండ మహేష్ బాబు విద్యకమిటి ఛైర్మెన్ షేక్ పర్వీన్,షక్షావలి,హిమమ్ హుస్సేన్, వడ్డే నాగేంద్ర, చిన్న రాముడు,మల్లయ్య,షరీఫ్, మూర్తుజ తదితర టీడీపీ నాయకులు,పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యారంగానికి అత్యధిక ప్రాధాన్యత.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 18:**
ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో రాష్ట్రంలో విద్యారంగానికి కూటమి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నదని తెలుగుదేశం పార్టీ మాజీ కౌన్సిలర్ రవికుమార్ అన్నారు. బుధవారం నంద్యాల పట్టణంలోని మున్సిపల్ క్వార్టర్స్ ఆవరణంలో ఉన్న పురపాలక ప్రాథమిక పాఠశాలలో సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎస్. తోహిద్ భాను అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ కౌన్సిలర్ రవికుమార్ హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. క్రమశిక్షణతో విద్యార్థులు మంచిగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని రవికుమార్ కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎస్జీటీలు కే రామకృష్ణుడు, జే రోజమ్మ , విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎన్ఎండి ఫిరోజ్ ని ఘనంగా సన్మానించిన

## తెలుగు యువత జిల్లా అధికార ప్రతినిధి మాహబూబ్ (గుల్లి).




**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 18:**
తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం తెలుగు యువత జిల్లా అధికార ప్రతినిధిగా క్రియాశీలకంగా పని చేస్తూ నంద్యాలలో భారీ మెజారిటితో తెలుగుదేశం పార్టీ జెండా ఎగరవేయడంలో మహబూబ్ (గుల్లి) కీలకపాత్ర పోషించడం జరిగింది. ఈ సందర్బంగా కూటమి ప్రభుత్వం ఏర్పడి ఒక సంవత్సరం పూర్తి అయినందున మహబూబ్ (గుల్లి) ఎన్ఎండి ఫిరోజ్ ని మర్యాదపుర్వకంగా కలిసి ఘనంగా సన్మానించి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 1వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ నాగార్జున, టిడిపి నాయకులు ఇసుక చాంద్, ఖాజా తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చెయ్యాలి.

**తల్లికి వందనం ప్రతి మున్సిపల్ కార్మికుడి కుటుంబానికి వర్తించేలా జీఓ ని వెంటనే విడుదల చేయాలి.**



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 18:**
రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 20 తర్వాత మున్సిపాలిటీ లలో పనిచేసే మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులంతా న్యాయమైన సమస్యలను ప్రభుత్వం పరిష్కారం చేయకపోవడం వలన సమ్మెలోకి వెళ్లక తప్పడం లేదని ప్రజలు అర్థం చేసుకొని కార్మికులకు సహకరించాలని కోరుతూ మున్సిపల్ కార్యాలయం నుండి పద్మావతి నగర్, టేక్కే, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, నూనెపల్లె,రైల్వే స్టేషన్,చామకాలువ వైయస్సార్ జంక్షన్, మీదుగా మున్సిపాలిటీ వరకు 100 కి పైగా బైకులతో భారీగా ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి లక్ష్మణ్ యూనియన్ జిల్లా నాయకులు భాస్కరాచారి, యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు రామాంజనేయులు, రంగనాథ్, సహాయ కార్యదర్శి బాలదుర్గన్న, సీనియర్ నాయకులు కృష్ణయ్య, ఆదాము,మురళి,సతీష్,లతో పాటు 150మంది కి పైగా కార్మికులు పాల్గొన్నారు. అనంతరం సిఐటియు జిల్లా కార్యదర్శి లక్ష్మణ్ యూనియన్ జిల్లా కన్వీనర్ భాస్కరాచారి, యూనియన్ అధ్యక్షులు రామాంజనేయులు, కార్యదర్శి రంగనాథ్, సహాయ కార్యదర్శి బాలదుర్గన్న మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఇంజనీరింగ్ కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కారం చేయడంలో ప్రభుత్వం శ్రద్ధ చూపడం లేదని గత 15 రోజుల క్రితం రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ గారికి ఇంజనీరింగ్ కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యలను వివరించడం జరిగిందని, ముఖ్యంగా జీవో నెంబర్ 36 ప్రకారం కార్మికుల అందరికీ 21 వేల రూపాయలు ఇవ్వాలని, గ్రేడ్లలో ప్రకారం అయితే 24 వేల రూపాయలు వర్తించే అవకాశం ఉందని, పది సంవత్సరాలు చేసి రిటైర్ అయిన వారందరికీ 75 వేల రూపాయలు రిటైర్మెంట్ బెనిఫిట్స్ సౌకర్యం కల్పించాలని, మృతి చెందిన కార్మికులకు 10 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా చెల్లించి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, ఇంజనీరింగ్ కార్మికుల కు పదవి విరమణ వయస్సు 62 సంవత్సరాలకు పెంచాలని, చనిపోతే మట్టి ఖర్చులకు 20 వేల రూపాయలు ఇవ్వాలని, హెల్త్ అలవెన్స్ లను పెంచాలని కోరుతూ గత ప్రభుత్వాయంలో ఒప్పుకున్న హామీలకు వెంటనే జీవోలను విడుదల చేసి కార్మికులను కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలని అన్నారు. ముఖ్యంగా గత ప్రభుత్వ హాయంలో 22 రోజుల సమ్మె కాలంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని టెంట్ ల దగ్గరికి వెళ్లి మున్సిపల్ కార్మికులకు న్యాయం చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ లు హామీ ఇవ్వడం జరిగిందని, అయితే అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తయిన ఇంజనీరింగ్ కార్మికుల జీవితాలలో ఎలాంటి మార్పులు జరగడంలేదని సమస్యలను పరిష్కరించమంటే నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు. సూపర్ సెక్స్ సంక్షేమ పథకాలను మున్సిపల్ కార్మికుల అందరికీ వర్తించేలాగున జీవో వెంటనే విడుదల చేయాలని ఇప్పటికే తల్లికి వందనం అమలు చేయకపోవడం చాలా దుర్మార్గమని వెంటనే తల్లికి వందనం కూడా ప్రతి మున్సిపల్ కార్మికుడి కుటుంబానికి అందేలాగున చూడాలని అన్నారు. ఇదేవిధంగా ప్రభుత్వం మొండిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఇంజనీరింగ్ కార్మికులు చేయాల్సిన పనులను నిలిపివేస్తామని, అప్పుడు ప్రజలకు నీరు కరెంటు ఇతరత్రా ముఖ్యమైన పనులను నిలిపివేస్తామని ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటారని ప్రజల నుండి తీవ్రమైన వ్యతిరేకత ప్రభుత్వం పైన ఏర్పడుతుందని ఇప్పటికైనా కళ్ళు తెరుచుకోకపోతే ప్రజా ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు.

# 2027 ఫిబ్రవరి నెలలో జమిలి ఎన్నికలు- ప్రహ్లాద్ జోషి.



**ఆంధ్ర ప్రగతి న్యూ ఢిల్లీ జూన్ 18:**
భారతదేశం మొత్తం ఒకేసారి 2027 ఫిబ్రవరిలో ఎన్నికల కమిషన్ ఆధ్వర్యంలో ఎన్నికలు (జమిలీ) నిర్వహించేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధం అవుతుంది. జమిలీ ఎన్నికలకు మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటు చేశారు.కమిటీ కూడా పూర్తీ స్థాయిలో పరిశీలన జరిపి తన నివేదికను కేంద్ర ప్రభుత్వంకు అందజేసింది.జమిలి ఎన్నికలు జరగాలి అంటే రాజ్యాంగంలో 5 ఆ ర్టి క ల్ స్ ( ఆ ర్టి క ల్ 83,85,172,174,356) లు రాజ్యాంగ సవరణ బిల్లు ద్వారా చెయ్యాలని సూచించింది.ఈ బిల్లు ఆక్సెప్ట్ అవ్వాలి అంటే లోక్ సభ,రాజ్య సభ లో 67% మంది సపోర్ట్ చెయ్యాలి.14 రాష్ట్రాలు అసెంబ్లీ లు సపోర్ట్ చెయ్యాలి. అలా మద్దతు ఇస్తే బిల్లు రాజ్యాంగ పరిధిలోకి వస్తుంది.ఈ బిల్లు 2024 ఈ శీతాకాల సమావేశాల్లోనే పార్లమె%శీ%టులో కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టనుంది.ఈ బిల్లుకు పార్లమెంట్ లో మద్దతు లభిస్తే 2027 ఫిబ్రవరిలో ఉత్తర ప్రదేశ్ ఎన్నికలతో పాటు దేశం మొత్తం అసెంబ్లీ,పార్లమెంట్ ఎన్నికలు నిర్వహిస్తుంది.
ఈ ఎన్నికలు జరిగిన 100 రోజుల తర్వాత మున్సిపల్, గ్రామ పంచాయితి ఎన్నికలు నిర్వహిస్తుంది. దేశం మొత్తం పరిపాలన సౌలభ్యం కొరకు ఈ జమిలి ఎన్నికలు జరపనున్నట్లు కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి తెలిపారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన ఎన్ఎండి ఫిరోజ్.




**ఆంధ్ర ప్రగతి నంద్యాల జూన్ 18:**
నంద్యాల నియోజకవర్గంలో మంత్రి ఫరూక్ తనయుడు నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండీ ఫిరోజ్ ప్రజలకు నేనున్నానంటూ భరోసా కల్పిస్తున్నారు. ప్రజలు ఆపద సమయాల్లో అందించే మెడికల్ రీయబర్స్మెంట్ ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు ఈరోజు నంద్యాల తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు 20 మంది లబ్ధిదారులకు 17 లక్షల రూపాయలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ గత రెండు రోజులతో పాటు ఈరోజుతో కలుపుకొని దాదాపు నంద్యాల నియోజకవర్గ వ్యాప్తంగా 37 లక్షల 50 వేల రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధ్యత కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగిందని తెలిపారు . కూటమి ప్రభుత్వం అనారోగ్యంతో వైద్యం చేయించుకున్న లబ్ధిదారులకు ఆర్థికంగా ఆదుకునేందుకు సహాయ నిధిని అందిస్తున్నట్లు తెలిపారు. నంద్యాల టౌన్ , నంద్యాల మండలం మరియు గోస్పాడు మండల ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందించారు . ముఖ్యమంత్రి సహాయ నిధిని అందిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, మంత్రులు నారా లోకేష్ , ఎన్ఎండి ఫరూక్ లతో పాటు ఫిరోజ్ , ఫయాజ్ లకు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు
ఈ కార్యక్రమంలో గోస్పాడు మండల టిడిపి కన్వీనర్ తులసీశ్వర్ రెడ్డి , నంద్యాల మండల టిడిపి కన్వీనర్ మునగాల విశ్వనాథరెడ్డి మరియు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# సిట్ కార్యాలయానికి ట్యాపింగ్ బాధితులు

## ఫిర్యాదులు చేస్తున్న పలువురు వ్యక్తులు

హైదరాబాద్,**ఆంధ్ర ప్రగతి జూన్ 18:**: తెలంగాణలో సంచలనం సృష్టిస్తోన్న ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ అధికారులు దూకుడు పెంచారు. ఈ కేసులో దర్యాప్తును సిట్ వేగవంతం చేసింది. ఫోన్ ట్యాపింగ్‌కు గురైన బాధితులకు సిట్ అధికారులు సమాచారం ఇచ్చారు. దీంతో వాంగ్మూలం ఇచ్చేందుకు జూబ్లీహిల్స్ సిట్ కార్యాలయానికి ఫోన్ ట్యాపింగ్ బాధితులు క్యూ కడుతున్నారు. బాధితుల నుంచి వాంగ్మూలాన్ని సేకరిస్తోంది సిట్. ఇందులో భాగంగా ఈరోజు (బుధవారం) టీపీసీసీ అధికార ప్రతినిధి ముంగి జైపాల్ రెడ్డి వాంగ్మూలం ఇచ్చేందుకు సిట్ కార్యాలయానికి వచ్చారు. సిట్ అధికారుల నుంచి తన ఫోన్ ట్యాప్ అయినట్టు సమాచారం వచ్చిందని జైపాల్ రెడ్డి ఈ సందర్భంగా తెలిపారు. జైపాల్ నుంచి స్టేట్‌మెంట్‌ను రికార్డు చేయనుంది సిట్. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఒక్కరోజే 600 మంది ఫోన్లు ఒకేసారి ట్యాప్ చేసినట్లు సిట్ అధికారులు గుర్తించారు. దీంతో ఫోన్లు ట్యాప్ అయిన వారిని బాధితులుగా గుర్తించి వారికి సమాచారం ఇస్తున్నారు సిట్ అధికారులు. ఈకేసులో సాక్షులుగా వారిచ్చే వాంగ్మూలాన్ని రికార్డు చేస్తున్నారు. ఈ క్రమంలో గత మూడు రోజులుగా పెద్ద మొత్తంలో బాధితుల నుంచి వాంగ్మూలాన్ని సిట్ రికార్డు చేసినట్లు తెలుస్తోంది. ఈరోజు కూడా మరికొంత మంది బాధితులు సిట్ కార్యాలయానికి వచ్చి వాంగ్మూలాన్ని ఇస్తున్నారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# భారమైన చదువులు.. దూరమవుతున్న కలలు..!



## విద్య వ్యాపారంగా మారిన వైనం.

పేద మధ్యతరగతి వారికి భారంగా మారిన చదువు.

చదువుకునే స్థితి నుండి చదువుకొనే పరిస్థితికి దిగజారిన నేటి విద్యా విధానం.



**ఆంధ్రప్రగతి నంద్యాల జిల్లా జూన్ 18:**
ఒకవైపు ప్రభుత్వ ఉపాధ్యాయులు గవర్నమెంట్ బడులలో పిల్లలను చేర్చుకునేందుకు రోడ్డెక్కి ప్రచారం చేస్తుంటే, మరోవైపు తల్లిదండ్రులు కార్పొరేట్ విద్యాలయాల్లో సీటు కోసం లక్షల్లో అప్పులు చేసి క్యూలలో నిలబడుతున్నారు. ఇది ఎవరికి శాపం. ఒకప్పుడు విద్య సామాన్యుడికి ఆశ%ొ% పేదవాడికి ఆయుధం%ొ% మార్పు కోసం మార్గం. కానీ ఇప్పుడు అదే చదువు కొంతమందికి మాత్రమే అందే విలాస వస్తువుగా మారింది. ప్రభుత్వ వ్యవస్థ చేతులెత్తేయగా, కార్పొరేట్ వ్యవస్థ చేతిలో విద్య వ్యాపారంగా మారింది. చదువుకోవాలని ఆశ పడడం తప్పా చదువుకోవడం ఇప్పుడు పెద్ద పరీక్షగా మారిపోయింది.

**వ్యాపారంగా మారిన విద్యా రంగం.**
భారతదేశంలో విద్యా రంగం అత్యంత వేగంగా పెరుగుతున్న వాణిజ్య రంగాల్లో ఒకటి. 2024 నాటికి దేశంలోని విద్యా రంగ మార్కెట్ విలువ రూ.2 లక్షల కోట్లు దాటింది.

**కోచింగ్ ఇండస్ట్రీ విలువే రూ.58,000 కోట్లు!**
కార్పొరేట్ పాఠశాలల్లో సగటున ఏడాది ఫీజులు రూ.1.5 లక్షల నుంచి రూ.3 లక్షల వరకు ఉంటున్నాయి అవీ కాక
తల్లిదండ్రులు ఒక్కొక్క పిల్ల వాని పై నెలకు అదనంగా రూ.2,500 %-% రూ.10,000 వరకు ఖర్చు చేస్తున్నారు.
ఈ సంఖ్యలు కేవలం గణాంకాలు కాదు%ొ% ఇవి లక్షలాది మంది తల్లిదండ్రుల కలల సౌధాలు , చదువు ఇప్పుడు అభివృద్ధికి లక్ష్యంగా కాకుండా, అప్పుల భారంగా మారిపోయింది.

**అప్పుల్లో తల్లిదండ్రులు.**
తల్లిదండ్రులు తమ పిల్లల కోసం చేస్తున్న త్యాగాలు వెలకట్టలేనివి , తమ పిల్లలు ఉన్నతస్థితిలో ఉండాలని మంచి ఉద్యోగంలో స్థిరపడాలని స్థాయికి మించి ఖర్చు చేస్తున్నారు
చదువు కోసం తమ స్థిరాస్తులను అమ్మేసే వారు కొందరైతే, సొంత ఊరిలో
వ్యాపారాలను మూసేసి వలస వెళ్లే వారు ఇంకొందరు
నెలవారీ ఆదాయం కన్నా ఎక్కువ ఖర్చుపెట్టి అప్పుల్లో కూరుకుపోతున్న ఎందరో!
ఒక సర్వే ప్రకారం దేశంలోని 58% తల్లిదండ్రులు తమ పిల్లల చదువు ఖర్చుల కోసం అప్పులు తీసుకుంటున్నారు. చదువు పేరుతో వేలాది కుటుంబాలు ఆర్థికంగా పాతాళంలో పడిపోతున్నాయి. ఇవి వ్యక్తిగత బాధలు మాత్రమే కాదు సమాజాభివృద్ధిని తిరోగమనంలో పయనింపచేసే వాస్తవాలు

**ప్రభుత్వ పాఠశాలలు నమ్మకం కోల్పోయిన ప్రజలు.**
ఒకప్పుడు ప్రభుత్వ పాఠశాలలు విద్యలో ఉత్తమంగా ఉండేవి. కానీ రాను రాను వాటిపై అందరిలో నమ్మకం సన్నగిల్లింది ఇలా ప్రజల నమ్మకం తగ్గిపోవడానికి కొన్ని కారణాలుమౌలిక సదుపాయాల లోపంఉపాధ్యాయుల కొరత
నాణ్యతలేని బోధన2020 నుంచి 2024 మధ్య తెలంగాణలో 4,500 పైగా పాఠశాలలు మూతపడ్డాయి. ఆంగ్ల బోధన, డిజిటల్ సదుపాయాల లోపం వల్ల పిల్లలు ప్రభుత్వ పాఠశాలలు వదిలి ప్రైవేట్ బాట పడుతున్నారు.

**కొన్ని పరిష్కార మార్గాలు.**
ప్రతి పాఠశాలలో మౌలిక వసతులు, కంప్యూటర్ ల్యాబ్‌లు, ఆంగ్ల బోధన
ఉపాధ్యాయుల నియామకం, శిక్షణ ప్రమాణాలు పెంచాలి

**ఫీజుల నియంత్రణ.**
ప్రైవేట్ పాఠశాలలపై గరిష్ఠ ఫీజు పరిమితులు విధించాలిఅక్రమ వసూలుపై కఠిన చర్యలు తీసుకోవాలి

**వృత్తి విద్యకు ప్రోత్సాహం.**
ఐటీఐ, పాలిటెక్నిక్, అగ్రికల్చర్, స్కిల్ డెవలప్‌మెంట్ వంటి వృత్తి విద్యా కోర్సులలో చేరేందుకు ప్రోత్సహించాలి.
ద్యార్థులకు ప్లేస్మెంట్, స్టార్టప్ మద్దతు అందించాలి
కార్పొరేట్ పాఠశాలల్లో 25% సీట్లను పేద విద్యార్థులకు ఉచితంగా ఇవ్వాలి
ప్రభుత్వ నిధులతో హాస్టల్ వసతి కల్పించాలి
బిపిల్లలపై ఒత్తిడిని తగ్గించాలి.
ఆనందదాయకమైన బోధన విధానాలు వుండాలి
మార్కులకు కాక అభ్యాసానికి ప్రాధాన్యం ఇవ్వాలి
కోచింగ్-రేసు బదులు సృజనాత్మకతను ప్రోత్సహించాలి.
బ్రాండ్ పేరు చూసి కాకుండా పిల్లల ఆసక్తులు, సామర్థ్యాలను పరిగణనలోకి తీసుకుని నిర్ణయాలు తీసుకోవాలి.
ప్రభుత్వాలు అందరికి నాణ్యమైన ఉచిత విద్య అందించినప్పుడే చదువులో సమానత్వం సాధ్యమవుతుందని

## బంధీఖానాలుగా విద్యాలయాలు ఒత్తిడిలో విద్యార్థులు.



నేటి విద్యా వ్యవస్థలో పిల్లలు చదువుత్ోనాన్ని పొందక ఒత్తిడిలో జీవిస్తున్నారు
వారానికి 70%-%80 గంటల చదువు ఒత్తిడి
నీట్ , జేఈఈ, ఎంసెట్ వంటి పోటీ పరీక్షల కోసం ఆరవ తరగతి నుంచే “లాంగ్ టర్మ్” శిక్షణ
ప్రతిభ కన్నా మార్కుల పోటీ, వ్యక్తిత్వ అభివృద్ధికి అవకాశమే లేని కోచింగ్
చిన్న వయస్సులోనే వారిని పరీక్షల యంత్రాలుగా మలచిన ఈ విధానం%ొ% వారి బాల్యాన్ని హరించి, భావితరాల భవిష్యత్తును నిలువునా మార్చేస్తోంది. మానసికంగా వీలైనంత ఒత్తిడికి గురవుతున్న ఈ విద్యార్థుల్లో కొంతమంది తీవ్ర స్థాయిలో మానసిక దౌర్భాగ్యానికి కూడా లోనవుతున్నారు.అది వారిని విపరీత నిర్ణయాలు తీసుకునే విధంగా ఉసిగొల్పుతుంది.

## చదువుతో ఉద్యోగం వస్తే సరి లేదంటే.?

ఇన్నాళ్లు చదివిన విద్య ఉద్యోగం కోసం కాదు అంటాం. కానీ యథార్థంలో మాత్రం చదివినా ఉద్యోగం లేకపోతే ఆ చదువు వ్యర్థమనిపించేది సహజం.ప్రతి సంవత్సరం 1.5 కోట్లమందికి పైగా విద్యార్థులు పాసవుతున్నారుకానీ అందుకు అనుగుణంగా ఉద్యోగావకాశాలు పెరగట్లేదు లక్షలాది యువత నిరుద్యోగులుగా మిగిలిపోతున్నారు అందులో చాలా మంది మానసికంగా కుంగిపోతున్నారు జీవితాలను అర్ధాంతరంగా ముగిస్తున్నారు.
ఉద్యోగం లేకపోవడం ఒక వ్యక్తిగత సమస్య అనిపించవచ్చు. కానీ, లక్షల మందికి ఇదే సమస్య అయితే అది రాష్ట్రాల పాలన వైఫల్యంగా చూడాల్సిందే.

## విద్య వ్యాపారం కాదు అందరి హక్కు

విద్య అనేది అమ్మే వస్తువు కాదు. అది ప్రతి పౌరుడికి హక్కు. అది పేదవాడికి వెలుగు చూపే మార్గం. అదే విద్య ఒక కుటుంబాన్ని అప్పుల్లోకి నెట్టితే%ొ% అది అభివృద్ధి మార్గం కాదు, ప్రమాదానికి సంకేతంగా మారుతుంది. అందుకే ఇప్పుడు సమాజం ఆలోచించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. చదువు భారంగా కాకుండా%ొ% భవిష్యత్తును బలంగా నిర్మించుకునే శక్తి కావాలి. విద్యలో సమానత్వం, నాణ్యత, వుండాలి అప్పుడే కలలు కన్న ప్రతి విద్యార్థి ఆశల అక్షరాన్ని చేరుకుంటాడు.
అందరూ గొప్పగా చెప్పుకోవడానికి తల్లిదండ్రులు తమ ఇష్టానికి అప్పులు చేసి చదివించడం కంటే పిల్లల సామర్థ్యాన్ని ఇష్టాన్ని బట్టి చదివిస్తేనే వాళ్ళు ఒత్తిడికి లోనవకుండా ఉన్నతస్థాయికి వెళ్ళగలరు..

---

# ఆపరేషన్ కగార్‌దే పైచేయి !

**ఆంధ్ర ప్రగతి జూన్ 18::**
ఆపరేషన్ కగార్‌కు నిరసనగా ఇందిరాపార్కు వద్ద అఖిల పక్షాలు మహాధర్నా చేపట్టాయి. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ కగార్‌ను ఎత్తివేయాలని పలువురు ఈ మహాధర్నాలో డిమాండ్ చేశారు. వెంటనే మావోయిస్టులతో శాంతి చర్చలు ప్రారంభించాలని కోరారు. ఈ ధర్నాలో ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామ్, తమ్మినేని వీరభద్రం, నారాయణమూర్తి, ప్రొఫెసర్ హరగోపాల్ తదితరులు పాల్గొన్నారు. ఈ ధర్నా జరిగి 24 గంటలు కూడా గడవక ముందే మరో భారీ ఎన్‌కౌంటర్ జరిగి అగ్రనేతలు ముగ్గురు నేలకొరిగారు. ఈ ఎన్‌కౌంటర్‌తో జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని వెలిశాల ఉలిక్కిపడింది. నాడు విప్లవ ఉద్యమానికి ఊతమిచ్చిన వెలిశాల.. నేడు శోకసంద్రంలో మునిగింది. ఇదే గ్రామానికి చెందిన మావోయిస్ట్ పార్టీ అగ్రనేత గాజర్ల రవి అలియాస్ ఉదయ్, ఆంధ్రప్రదేశ్ లోని అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్ కౌంటర్ లో మృతిచెందారు. నాలుగు దశాబ్దాల క్రితం పీపుల్స్ వార్ ఉద్యమంలోకి వెళ్లిన గాజర్ల రవి అంచెలంచెలుగా ఎదిగారు. దళ సభ్యుడి స్థాయి నుంచి కేంద్ర కమిటీ స్థాయికి ఎదిగారు. ఉమ్మడి రాష్ట్రంలో ప్రభుత్వంతో మావోయిస్టులు జరిపిన శాంతి చర్చల్లో ప్రతినిధిగా ఉన్నారు. గాజర్ల రవిపై 25 లక్షల రివార్డు ఉంది. మొత్తంగా అగ్రనేతలు అంతా హతమువుతన్నారు. కేంద్రం ఏదైతే కోరుకుంటందో అదే జరుగుతోంది. నిజానికి పీపుల్స్ వార్ రాకతోనే గ్రామాల్లో పెత్తందారీ వ్యవస్థ అంతరించింది. దొరల సామ్రాజ్యానికి చెక్ పడింది. గడీల పాలన అంతమొందింది. ఊర్లో భూస్వాముల అఘాయిత్యాలు ఆగాయి. రాజకీయ నేతల దూకుడు తగ్గింది. ఏదైనా పనిచేయాలంటే రాజకీయ నాయకులు భయపడేవారు. కానీ ఇప్పుడు రాజకీయ నాయకుల పెత్తనం పెరిగింది. భయమన్నది లేకండా పోయింది. అఇకారంలోకి వచ్చి భూములను కబ్జా చేస్తున్నారు. అప్పనంగా అమ్ముకుంటున్నారు. తప్పుడు పనులు చేసే రాజకీయ నాయకులకు, బూకబ్జాదారులకు పీపుల్స్ వార్ హయాలో భయం ఉండేది. కానీ ఇప్పుడా పరిస్థితి లేకుండా పోయింది. ఎందుకంటే దళాలను చుట్టుముట్టి మట్టుబెడుతున్న కారణంగా మావోలు అంతరించి పోతున్నారు. ముఖ్యంగా మావోలను అంతమొందించాలని కేంద్రం కంకణం కట్టుకుంది. ఈ సమయంలో ఇక చర్చలకు తావు లేదన్న విధంగా కేంద్రం మొండిగా ఉంది. మావోలపైనే ఎందుకనో దూకుడుగా వ్యవహరిస్తోంది. కాశ్మీర్‌లో ఉగ్రవాదుల ఏరివేత కానీ, మణిపూర్‌లో అల్లర్లు అణచివేయడంలో కానీ ఇంత దూకుడు కనిపించడం లేదు. అందుకే ప్రజాస్వామ్య సూత్రాలకు విరుద్ధంగా కేంద్రం వ్యవహరి స్తోందని మహాధర్నాలు పలువురు నేతలు విమర్శించారు. ఆపరేషన్ కగార్‌లో ఎక్కువ మంది ఆదివాసీలే చనిపోతున్నారని కూడా ఆందోళన వ్యక్తం చేశారు. ఆపరేషన్ కగార్‌ను నిలిపివేసి శాంతియుత చర్చలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఆపరేషన్ కగార్ తమ పార్టీ దృష్టిలో ఆపరేషన్ కార్పొరేట్ కబ్జా అని.. మానవత్వానికి ఇది ఒక మచ్చ అని పలువురు విమర్శించారు.



అణచివేయాల్సింది మావోయిస్టులను కాదు.. దోపిడీనని ఈ ధర్నాలో పాల్గొన్న వారు గళమెత్తారు. మావోయిస్టులను చంపడం కాదు.. జల్, జంగిల్, జమీన్ నినాదానికి పరిష్కారం చూపించాలని కోరారు. ఆదివాసీ, పౌర సంఘాలతో భారత రాజ్యాంగం ఆధారంగా చర్చలు జరపాలన్నారు. శాంతి చర్చలు జరపకపోవడం వల్లే ఆదివాసీ ప్రాంతాల్లో అల్లకల్లోలం నెలకొందని చెప్పారు. ‘మావోయిస్టులతో చర్చలు జరపాలని మేం అంటే.. మమ్మల్ని మావోయిస్టులు అంటున్నారు. మేం మావోయిస్టులు అయితే మైకులు ఎందుకు పట్టుకుంటాం.. తుపాకులు పట్టుకునే వాళ్లం‘అని కూడా అన్నారు. ప్రజాస్వామ్యంలో ఏ సమస్య నైనా చర్చల ద్వారా పరిష్కారం చేసుకోవచ్చని రాజ్యాంగం చెబుతోందని ,నక్సలైట్లు చర్చలకు సిద్ధంగా ఉంటే..ప్రభుత్వం చర్చలు జరపాలని కోరారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో మావోయిస్టులతో చర్చలు జరిపారని, మోదీ ప్రభుత్వం మాత్రం మావోలతో చర్చలకు సిద్ధంగా ఉన్నా చంపేస్తోందని విమర్శించారు. మావోయిస్టులను చంపడం తాత్కాలిక ఉపశమన మేనని శాశ్వత పరిష్కారం కాదని గుర్తు చేశారు. శాంతిచర్చలు జరిపితే పరిష్కారం దొరుకుతుందని మోదీ, అమిత్‌షా గ్రహించాలని చెప్పారు. అడవుల్లోని ఖనిజ సంపదను అంబానీ,అదానీలకు దోచిపెట్టేందుకే అమిత్ షా ..నక్సలైట్ రహిత దేశంగా చేస్తామంటున్నారని కూడా విమర్శలు గుప్పించారు. పాకిస్తాన్ తో చర్చలు జరిపిన కేంద్రం.. భరత మాత ముద్దు బిడ్డలైన మావోయిస్టులతో ఎందుకు చర్చలు జరపడం లేదని ప్రశ్నించారు. అన్యాయాన్ని అడిగిన వాడు నక్సలైట్.. అడగని వాడు ఆల్ రైట్ అనే ఉద్దేశంతో కేంద్రం వ్యవహరిస్తుందని విమర్శించారు. అణిచివేయాల్సింది మావోయిస్టులను కాదు దోపిడీని అని అన్నారు. మావోలతో చర్చలు జరపకున్నా సరే... ఆదివాసీ సంఘాలతో చర్చలు జరపాలని సూచించారు. భారత రాజ్యాంగం ఆధారంగా చర్చలు జరపండి. దేశంలోని సహజ వనరులను ప్రజల అభివృద్ధి కోసమే వాడాలని రాజ్యాంగంలో తెలిపిందన్నారు. చర్చలు జరిపితే ఆదివాసీ ప్రాంతాల్లో అల్లకల్లోలం ఆగుతుందన్నారు. చర్చలు జరగకుంటే మావోయిస్టులకు ఇబ్బంది లేదు... ప్రభుత్వానికి ఇబ్బంది లేదు. కానీ ఆదివాసీ బిడ్డలకు కష్టం వస్తుంది.. వారి హక్కుల భంగం కలుగుతుందని హెచ్చరించారు. కార్పొరేట్ సంస్థలకు అటవీ సంపదను కట్టబెట్టే కుట్రలో భాగంగానే ఆదివాసీలపై కేంద్రం యుద్ధం చేస్తుందన్నారు. అడవిలోకి కేంద్రం ఎందుకు వెళ్తోంది. ఆపరేషన్ కగార్ ప్రైవేట్ సంస్థల కోసమే అని విమర్శించారు. మొత్తంగా ఇప్పుడు కేంద్రం అనుకున్న విధంగా మావోలు అంతమొందించే ప్రక్రియ తుదిదశకు చేరుకుంది. అయితే దోపిడీ ఉన్నంతకాలం పోరాటం ఉంటుంది. రాజకీయ దోపిడీ ఉంటే తిరుగుబాటు తప్పదని చరిత్ర రుజువు చేసింది. రాజకీయ దోపిడీని అరికట్టాలి. జబ్బుకు చికిత్స చేయడం కన్నా అసలు జబ్బులే రాకుండా నిరోధించ గలగడం ముఖ్యమని వైద్యశాస్త్రంలో చెబుతారు. అందుకోసం కృషి చేయడం మంచిది. సమాజంలో ఉత్పన్నమయ్యే అశాంతికి, ఇతర సమస్యలకు పరిష్కారం చూపకుండా కేవలం మావోలను అణచివేస్తే సమస్య సమిసి పోదని గుర్తించాలి. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పట్టించుకోకుండా, ప్రజలు అసంతృప్తితో చేసే ఆందోళనలపై ప్రభుత్వం తమ బలాన్ని, బలగాలను ప్రయోగించడం వల్ల లాభం లేదు. ఉద్యమాలను, ఆందోళనలను ప్రతిష్ఠగా తీసుకొని ఎంత గొప్పగా వాటిని అణచివేశామో చెప్పుకోవడం సరికాదు. మార్చి 31 వరకు సంపూర్ణంగా నక్సలిజాన్ని నిర్మూలిస్తామని అమిత్ షా పేర్కొన్నారు. మావోయిస్టు పార్టీ ప్రస్తుతం ఎక్కడైతే కేంద్రీకరించి పని చేస్తుందో ఆ ప్రాంతాన్ని చుట్టుముట్టి వారిని మట్టుపెడుతున్న తీరుతో వారు అంతమొందడం ఖాయం కానీ...ప్రజల్లో గూడుకట్టుకున్న ఆందోళనలను మాత్రం అణచివేయడం సాధ్యం కాదని గుర్తించాలి.

# జగన్ పల్నాడు పర్యటనలో అపశృతి

**పోలీస్ ఆంక్షలు బేఖాతర్ చేసిన జగన్**

**కాన్వాయ్ ఢీకొని ఒకరు...**

**సొమ్మసిల్లి మరొకరు మృతి**

**జగన్ తీరుపై సర్వత్రా విమర్శలు**



పల్నాడు,**ఆంధ్ర ప్రగతి జూన్ 18::** మాజీ సీఎం, వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జిల్లా పర్యటనలో అపశృతి చోటు చేసుకుంది. జగన్ పర్యటనలో అపశృతి చోటు చేసుకుని ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు. ఇప్పటికే జగన్ కాన్వాయ్ ఢీకొని ఓ వృద్ధుడు మృతి చెందగా.. ఇప్పుడు మరో వ్యక్తి ప్రాణాలు కోల్పోయాడు. సత్తెనపల్లి గడియారం స్తంభం వద్ద ఆ పార్టీకి చెందిన కార్యకర్త సొమ్మసిల్లి పడిపోయాడు. వెంటనే ఆస్పత్రికి తరలించగా.. అప్పటికే అతడు మరణించినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతుడు సత్తెనపల్లి కి చెందిన జయవర్ధన్ రెడ్డిగా గుర్తించారు. జయవర్ధన్ రెడ్డి సత్తెనపల్లిలో ఆటోమొబైల్ షాపును నిర్వహిస్తున్నాడు. అయితే క్లాక్ టవర్ వద్ద జగన్ రెడ్డి రాకతో ఒత్తిడి పెరిగింది. ఈ సమయంలో అక్కడే ఉన్న జయవర్ధన్ ఊపిరి ఆడక కిందపోయాడు. జగన్ కాన్వాయ్ వెళ్లాక వ్యక్తి పడిపోయి ఉండటాన్ని గుర్తించి తోటి కార్యకర్తలు అతడిని ఆస్పత్రికి తరలించేలోపే మృతి చెందాడని ఆస్పత్రి వర్గాలు చెప్పాయి. కాగా.. బుధవారం ఉదయం ఏటూకూరులో సింగయ్య అనే వృద్ధుడిని వైఎస్ జగన్ ప్రయాణిస్తున్న కాన్వాయ్ ఢీకొట్టింది. దీంతో అతడు మృతిచెందాడు. సత్తెనపల్లి మండలం రెంటపాళ్లకు భారీ కాన్వాయ్‌తో జగన్ బయలుదేరగా.. ఏటుకూరు బైపాస్ వద్ద నడుచుకుంటూ వెళ్తున్న వృద్ధుడు సింగయ్యను జగన్ కాన్వాయ్‌లోని వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో వృద్ధుడు తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే స్థానికులు అతడిని 108 వాహనంలో ఆస్పత్రికి తరలించగా.. చికిత్స పొందుతూ సింగయ్య మృతి చెందాడు. అయితే వృద్ధుడిని ఢీకొన్న తర్వాత కూడా జగన్, వైసీపీ నేతలు పట్టించుకోకుండా వెళ్లిపోవడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తాయి. నిబంధనలకు విరుద్ధంగా వందలాది వాహనాలతో బలప్రదర్శన చేస్తూ జగన్ రెంటపాళ్ల వస్తుండగా.. ఇప్పటికి ఇద్దరు వ్యక్తులు మరణించారు. జగన్ తాడేపల్లి నుంచి సత్తెనపల్లి చేరుకుని రెంటపాళ్లకు వెళ్లకముందే ఇద్దరు చనిపోయిన ఘటనపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. జగన్ పర్యటనలో వంద మందికి మాత్రమే అనుమతి ఇస్తామని పోలీసులు చెప్పినప్పటికీ వందలాది వాహనాలతో, వేలాది మంది కార్యకర్తలతో తరలివచ్చి చావులకు కారణం అవడంపై సత్తెనపల్లితో పాటు పల్నాడు జిల్లాకు చెందిన ప్రజలు జగన్‌పై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# జమ్మూ కాశ్మీర్‌లో మూడో జోక్యం సహించం

**ట్రంప్‌కు స్పష్టం చేసిన ప్రధాని మోడీ -భారత విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ వెల్లడి**



న్యూఢిల్లీ,**ఆంధ్ర ప్రగతి జూన్ 18::** జమ్మూ కాశ్మీర్ అంశంపై పాకిస్థాన్‌తో జరిపే చర్చల్లో మూడో పక్షం మధ్యవర్తిత్వం అవసరం లేదని.. అలా జరగాలని తాము కోరుకోవడం లేదని భారత్ కుండ బద్దలు కొట్టింది. ఈ విషయాన్ని యూఎస్ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. ఈ మేరకు భారత విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ బుధవారం న్యూఢిల్లీలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వెల్లడించారు. జీ 7 సదస్సులో పాల్గొనేందుకు ప్రధాని మోదీ కెనడా వెళ్లారు. ఈ పర్యటనలో భాగంగా యూఎస్ అధ్యక్షుడు ట్రంప్‌కు జమ్మూ కశ్మీర్ అంశంపై ఫోన్ ద్వారా ప్రధాని మోదీ స్పష్టం చేశారని ఆయన వివరించారు. పహల్గాం ఉగ్రదాడి అనంతరం చోటు చేసుకున్న పరిణామాల నేపథ్యంలో కాల్పుల విరమణ ఒప్పందాన్ని తొలుత తెరపైకి పాకిస్థాన్ తీసుకు వచ్చిందని ఈ సందర్భంగా ట్రంప్‌కు ప్రధాని మోదీ గుర్తు చేసినట్లు వివరించారు. మంగళవారం రాత్రి ప్రధాని మోదీతో ట్రంప్ ఫోన్‌ల్లో మాట్లాడారని చెప్పారు. ఆ క్రమంలో అపరేషన్ సిందూర్‌పై ట్రంప్ వివరాలు అడిగినప్పుడు.. అందుకు సంబంధించిన అంశాలను ఆయనకు ప్రధాని మోదీ సోదాహరణగా వివరించారని పేర్కొన్నారు. క్రమంలో జమ్మూ కశ్మీర్ విషయంలో మూడో పక్షం మధ్యవర్తిత్వాన్ని అంగీకరించే ప్రసక్తే లేదని ట్రంప్‌కు మోదీ స్పష్టం చేశారన్నారు. తద్వారా భారత్, పాకిస్థాన్ మధ్య పలు దఫాలుగా చర్చలు జరిపి.. ఇరుదేశాల మధ్య యుద్ధాన్ని తానే నిలువరించా నంటూ ట్రంప్ చేస్తున్న ప్రకటనలకు ప్రధాని మోదీ బలమైన సమాధానం ఇచ్చినట్లు అయిందని విక్రమ్ మిస్రీ వివరించారు. ఆపరేషన్ సిందూర్ అనంతరం ప్రధాని మోదీ తొలిసారి జాతిని ఉద్దేశించి మాట్లాడుతూ.. పాకిస్థాన్‌లో చర్చలు జరిపే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. పాక్ అక్రమిత కాశ్మీర్‌లోని ఉగ్రవాద స్థావరాలను నాశనం చేసి.. ఆ ప్రాంతాన్ని భారత్‌కు తిరిగి ఇవ్వాలని ఆయన స్పష్టం చేసిన విషయం విదితమే.ఏప్రిల్ 22వ తేదీ జమ్మూ కశ్మీర్ అనంతనాగ్ జిల్లాలోని పహల్గాం ఉగ్రదాడిలో 26 మంది అమాయకులు మరణించారు. ఈ ఘటనకు తామే బాధ్యులమంటూ ఉగ్రవాద సంస్థ లష్కరే తోయిబా అనుబంధ సంస్థ ది రెసిస్టెన్స్ ఫ్రంట్ ప్రకటించింది. ఈ నేపథ్యంలో పాకిస్థాన్‌పై భారత్ తీవ్ర ఆంక్షలు విధించింది. అదే తరహాలో పాకిస్థాన్ సైతం భారత్‌కు వ్యతిరేకంగా కీలక నిర్ణయాలు తీసుకుంది. దీంతో ఇరు దేశాల మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఆ క్రమంలో పాకిస్థాన్‌తోపాటు పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని ఉగ్రవాద స్థావరాలను ఆపరేషన్ సిందూర్ పేరిట భారత్ సైన్యం దాడులు నిర్వహించి.. ధ్వంసం చేసింది. ఈ దాడుల్లో 100 మందికిపైగా ఉగ్రవాదులు మరణించారు. అనంతరం పాక్ సైతం భారత్ భూభాగంలోని క్షిపణులు, డ్రోనులతో దాడులకు దిగింది. వీటిని భారత్ అడ్డుకున్న సంగతి తెలిసిందే.

# ఇజ్రాయిల్‌లో జగిత్యాల వాసి మృతి

జగిత్యాల,:ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య భీకర యుద్ధం జరుగుతున్న విషయం తెలిసిందే. ఇరు దేశాలు మధ్య జరుగుతున్న దాడుల్లో వందలాది మంది ప్రాణాలు కోల్పోతున్నారు. ఈ యుద్ధం వల్ల జగిత్యాలకు చెందిన రవీందర్ అనే వ్యక్తి మృతి చెందాడు. బతుకుదెరువు కోసం రెండు సంవత్సరాల క్రితం రవీందర్ ఇజ్రాయెల్‌కు వెళ్లాడు. అయితే యుద్ధం జరుగుతుండగా.. బాంబు శబ్దం వల్ల రవీందర్ గుండెపోటుతో మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న రవీందర్ కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. యుద్ధం కారణంగా విమాన రాకపోకలకు ఇబ్బందులు తలెత్తాయి. దీంతో రవీందర్ మృతదేహాన్ని ఎలాగైనా స్వదేశానికి రప్పించాలని కుటుంబసభ్యులు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.

------

# ఉపరాష్ట్రపతి ధన్‌కడ్‌తో లోకేశ్ భేటీ

**మర్యాదపూర్వకంగానే కలిసినట్లు వెల్లడి**



న్యూఢిల్లీ,: ఢిల్లీ పర్యటనలో ఉన్న మంత్రి లోకేశ్ హోంమంత్రి అమిత్ షా, ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌కడ్‌లతో భేటి అయ్యారు. బుధవారం ఉదయం నుంచి దేశ రాజధాని ఢిల్లీలో మంత్రి నారా లోకేష్ పర్యటన కొనసాగింది. ఉదయం ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కర్‌తో మంత్రి భేటీ అయ్యారు. అయితే మర్యాద పూర్వకంగానే ఉపరాష్ట్రపతిని కలిసినట్లు లోకేష్ కార్యాలయ వర్గాలు చెబుతున్నాయి. అమరావతిలో నిర్మించ తలపెట్టిన అసెంబ్లీ, సచివాలయం, హైకోర్టు కొత్త భవనాల్లో కొన్నింటికి వైస్ ప్రెసిడెంట్‌తో శంకుస్థాపన చేయించాలని సీఎం చంద్రబాబు నాయుడు భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగానే ఉపరాష్ట్రపతిని ఏపీకి రావాల్సిందిగా లోకేష్ ఆహ్వానించే అవకాశం ఉన్నట్లు సమాచారం. మంత్రి లోకేష్‌తో పాటు కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, ఎంపీలు లావు శ్రీకృష్ణదేవరాయలు, సానా సతీష్, బైరెడ్డి శబరి.. ఉపరాష్ట్రపతిని కలిశారు. పలువురు కేంద్రమంత్రులతో లోకేష్ సమావేశం కానున్నారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో భేటీకానున్నారు. ఇది చాలా కీలకమైన సమావేశం. తెలంగాణ ఫోన్ ట్యాపింగ్‌లో ఏపీకి చెందిన నేతల ఫోన్లు కూడా ట్యాప్ అయినట్లు సమాచారం. దీనిపై ప్రధానంగా కేంద్రమంత్రితో చర్చించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అలాగే ఏపీ లిక్కర్ కేసులో జరుగుతున్న పరిణామాలపై కేంద్ర హోంమంత్రికి వివరించనున్నట్లు సమాచారం. కూటమి ప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించనున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా మాజీ సీఎం జగన్‌కు సంబంధించిన వ్యవహారాలపై ఎక్కువగా చర్చించి అవకాశం ఉన్నట్లు సమాచారం.

# 17మంది ఖైదీలకు విముక్తి

**సత్ప్రవర్తన మీద విడుదల చేస్తూ ఆదేశాలు**

అమరావతి: రాష్ట్ర వ్యాప్తంగా పలు జైళ్లలో యావజ్జీవ కారాగార శిక్ష అనుభవిస్తోన్న 17 మంది సత్ప్రవర్తన కలిగిన ఖైదీలను విడుదల చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం.. జైళ్లశాఖ ఎంపిక చేసిన 17 మంది సత్ప్రవర్తన కలిగిన ఖైదీల జాబితా రూపొందించగా దాన్ని హోం శాఖ పరిశీలన అనంతరం మంత్రి వర్గం ఆమోదం తెలిపింది. 2025 ఫిబ్రవరి 1 వరకు నిర్ణీత కాలంలో శిక్ష అనుభవిస్తోన్న ఖైదీలను విడుదల చేయాలని నిర్ణయించారు. జీవిత ఖైదీల మిగిలిన శిక్షను షరతులకు లోబడి రద్దు చేస్తున్నట్లు ప్రభుత్వం ఆదేశాల్లో తెలిపింది. ఖైదీల ముందస్తు విడుదలకు రూ.50 వేల వ్యక్తిగత బాండ్ సమర్పించాలని షరతు విధించింది. విడుదలైన తర్వాత ఖైదీలు శిక్ష పూర్తయ్యే వరకు పోలీస్ స్టేషన్‌లో హాజరు కావాలని ఆదేశాల్లో స్పష్టం చేసింది. 3 నెలలకు ఒకసారి ప్రొబేషన్ అధికారి ముందు హాజరు కావాలని నిర్దేశిరచింది. విడుదలైన ఖైదీలు ఏదైనా నేరానికి పాల్పడితే తిరిగి అరెస్టు చేయాలని ప్రభుత్వం ఆదేశాల్లో స్పష్టం చేసింది.

# బనకచర్లపై కేంద్రానికి ఫిర్యాదు

**నేడు ఢిల్లీలో కేంద్రమంత్రిని కలవనున్న సిఎం**

**పోలవరం-బనకచర్లతో తెలంగాణకు అన్యాం**

**ఎంపిలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిన ఉత్తమ్**



హైదరాబాద్,**ఆంధ్ర ప్రగతి జూన్ 18::** బనకచర్ల విషయంలో ఎపి దూకుడుకు కళ్లెం వేసేందుకు ప్రభుత్వం సిద్దమయ్యింది. ఈ మేరకు గురువారం కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సిఆర్ పాటిల్‌ని సిఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిల నేతృత్వంలోని బృందం కలవనుంది. బుధవారం సాయంత్రం గోదావరి-బనకచర్లపై ఎంపిలకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సమావేశానికి సిఎం రేవంత్ రెడ్డితో పాటు కాంగ్రెస్ ఎంపిలు, బిజెపి ఎంపిలు డికె అరుణ, రఘునందన్ రావు, బిఆర్ఎస్ ఎంపి రవిచంద్ర, ఎంఐఎం ఎంపి అసదుద్దీన్ ఓవైసీ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ.. పోలవరం-బనకచర్ల విషయంలో ఎపి విభజన చట్టాన్ని ఉల్లంఘిస్తోందని అన్నారు. ఎపి రిపోర్టుపై స్పందించాలని కేంద్రం తమని అడిగిందని తెలిపారు. పూర్తిస్థాయి నివేదికను కేంద్రానికి సమర్పిస్తామని ఉత్తమ్ పేర్కొన్నారు. తను, సిఎం ఢిల్లీకి వెళ్లి రాష్ట్ర అభ్యంతరాలను తెలుపుతామని స్పష్టం చేశారు. పోలవరం-బనకచర్ల లింక్ ప్రాజెక్టు తెలంగాణ నీటి హక్కులకు పెద్ద దెబ్బ అని తెలిపారు. ఈ ప్రాజెక్టును పరిశీలించడం అంటే రాష్ట్ర హక్కులను కాలరాయడమే అని అన్నారు. పోలవరం-బనకచర్ల ప్రాజెక్టును తిరస్కరించాలని కేంద్రానికి స్పష్టంగా చెప్పామని వెల్లడించారు. గోదావరి ట్రైబ్యునల్ అవార్డును బనకచర్ల ప్రాజెక్టు ఉల్లంఘిస్తుందని.. తెలంగాణకు అనుకూలమైన ఇచ్చంపల్లిని ఎపి వ్యతిరేకించిదని మండిపడ్డారు. అత్యవసరంగా పోలవరం ప్రాజెక్టు అథారిటీ సమావేశం ఏర్పాటు చేయాలని కోరామన్నారు. తెలంగాణ వాటా 968 టిఎంసిలలో కట్టుకొనే ప్రాజెక్టులను ఎపి వ్యతిరేకించిందని.. బనకచర్ల వల్ల మన వాటా జలాలకు కూడ భవిష్యత్తులో ఎదురుదెబ్బ తగులుతుందని అన్నారు. పూర్తయిన ప్రాజెక్టులకు అధిక కేటాయింపులను భవిష్యత్తులో ఎపి అడుగుతుందని పేర్కొన్నారు. దీనిపై కేంద్రానికి జనవరి 22న అభ్యంతరాలను చెప్పామన్నారు. అయితే ఎపి నుంచి డిపిఆర్ అందలేదని కేంద్రం సమాధానం ఇచ్చిందని తెలిపారు.

# మద్యం కేసులో కీలక పరిణామం

**చెవిరెడ్డి పేరును ఎఫ్ఐఆర్‌లో చేర్చిన పోలీసులు -చెవిరెడ్డి కుమారుడు మోహిత్ రెడ్డిని ఏ39గా నమోదు**



అమరావతి**ఆంధ్ర ప్రగతి జూన్ 18::** ఏపీ మద్యం కుంభకోణం కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో ఏ38గా మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి పేరును పోలీసులు ఎఫ్ఐఆర్‌లో చేర్చారు. ఇప్పుడు తాజాగా చెవిరెడ్డి కుమారుడు మోహిత్ రెడ్డిని ఏ39గా చేర్చుతూ బుధవారం కోర్టుకు మెమో పంపారు. మోహిత్ రెడ్డితో పాటు మరో మాజీ ఎంపీని కూడా నిందితుడిగా చేర్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. హైదరాబాద్ నుంచి తీసుకువచ్చిన డబ్బును చెవిరెడ్డి అందుకున్నట్టు సిట్ వద్ద ఆధారాలు ఉన్నాయి. మద్యం కమిషన్లను ఎన్నికల్లో అభ్యర్థులకు పంపిణీ చేశారని ఇప్పటికే సిట్ నిర్ధారించింది. ఈ డబ్బు అందుకున్న చెవిరెడ్డి ఆ మొత్తాన్ని కొంతమందికి పంపిణీ చేసినట్టు సిట్ వద్ద సమాచారం ఉంది. ఇందులో కొంత చంద్రగిరి నుంచి పోటీ చేసిన తన కుమారుడు మోహిత్ రెడ్డికి ఇచ్చినట్టు సిట్ గుర్తించింది. మరి కొంత డబ్బును గత ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయిన మరో మాజీ ఎంపీకు ఇచ్చినట్టు సిట్ వద్ద ఆధారాలు ఉన్నాయి. ఆ మాజీ ఎంపీని కూడా సాయంత్రంలోపు ఎఫ్ఐఆర్‌లో చేర్చే అవకాశం ఉంది. కాగా.. ఈ కేసులో ఇప్పటికే మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి, ఆయన సన్నిహితుడు వెంకటేష్ నాయుడును బెంగళూరులో సిట్ అధికారులు అరెస్ట్ చేశారు.వారిద్దరినీ విజయవాడ తీసుకువచ్చిన అధికారులు.. సిట్ కార్యాలయంలో ప్రశ్నిస్తున్నారు. బెంగళూరు నుంచి ప్రయాణం చేసి రావడంతో కొద్దిసేపు విశ్రాంతి ఇచ్చిన అనంతరం చెవిరెడ్డిపై అధికారులు ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. మరోవైపు చెవిరెడ్డి రెండో కుమారుడు విజయవాడలోని సిట్ కార్యాలయానికి వచ్చారు. న్యాయవాదులతో కలిసి సిట్ ఆఫీస్‌కు వచ్చారు హర్షిత్ రెడ్డి. అయితే న్యాయవాదులను మాత్రమే లోనికి వెళ్లేందుకు అనుమతి ఇచ్చిన సిట్.. హర్షిత్ రెడ్డికి మాత్రం అనుమతి నిరాకరించారు. కాగా.. మద్యం కుంభకోణం కేసులో ఇప్పటి వరకు ఏడుగురిని సిట్ అధికారులు అరెస్ట్ చేశారు. కేసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, సజ్జల శ్రీధర్ రెడ్డి, దిలీప్, చాణుక్య, ధనుంజయ్ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి, బాలాజీ గోవిందప్పలను సిట్ అరెస్ట్ చేసి.. కస్టడీలోకి తీసుకుని విచారించింది కూడా. వారి నుంచి వచ్చిన సమాచారం మేరకు మిథున్ రెడ్డి పాత్ర కూడా చాలా ప్రముఖంగా ఉన్నట్లు నిర్ధారించారు. అయితే ఆయన హైకోర్టులో ముందస్తుగా బెయిల్ పిటిషన్ వేయడంతో వాదనలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో రూ.5 కోట్లు మిథున్ రెడ్డి ఖాతాలో జమచేసినట్లు సిట్ అధికారులు గుర్తించి ఆ వివరాలను హైకోర్టుకు సమర్పించారు. ఈ పరిణామాల నేపథ్యంలో అనూహ్యంగా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి పేరు తెరపైకి వచ్చింది. కేసిరెడ్డితో మాజీ ఎమ్మెల్యే పలు దఫాలుగా సమావేశం అవడంతో పాటు ఎన్నికల ముందు కేసిరెడ్డి నుంచి కొన్ని కోట్లు తీసుకున్నట్లు సిట్ గుర్తించింది. ఒంగోలు ఎంపీగా పోటీ చేసిన సమయంలో, అతడి కుమారుడు ఎమ్మెల్యేగా పోటీ చేసిన సమయంలో, మాజీ ఎంపీకి కూడా డబ్బులు పంపిణీ చేయడంలో చెవిరెడ్డి పాత్ర ఉన్నట్లు సిట్ అధికారులు నిర్ధారించారు. మొత్తం విచారణ జరిపిన అనంతరం ఆధారాలు సేకరించిన సిట్.. చెవిరెడ్డి, ఆయన సన్నిహితుడు వెంకటేష్ నాయుడిని అరెస్ట్ విజయవాడకు తీసుకువచ్చి కార్యాలయంలో విచారణ చేస్తున్నారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# కొత్త ఫార్ములాని ఫాలో అవుతున్న ఉస్తాద్ రామ్!



ఇస్మార్ట్ శంకర్ బ్లాక్ బస్టర్ తరువాత రామ్ ఆ స్థాయి సక్సెస్‌ని సొంతం చేసుకోలేకపోతున్నాడు. లింగుస్వామితో చేసిన 'ది వారియర్', బోయపాటి శ్రీనుతో చేసిన 'స్కంద', పూరిజగన్నాథ్‌తో చేసిన 'డబుల్ ఇస్మార్ట్' వరుసగా ఫ్లాప్ కావడంతో కొంత ఆలోచనలో పడిన రామ్ తన పంథా మార్చుకున్నాడు. ఇస్మార్ట్ శంకర్ మూవీ నుంచి యాక్షన్ బాటపట్టిన రామ్ అది వర్కవుట్ కాకపోవడం, వరుస ఫ్లాపులు ఎదురవుతుండటంతో ఫైనల్‌గా తన రూటు మార్చుకున్నాడు.
యాక్షన్ ఎంటర్ టైనర్‌లతో చేతుల కాల్చుకున్న రామ్ వెంటనే తేరుకుని తనదైన మార్కు రొమాంటిక్ లవ్ స్టోరీలనే చేయాలి, అందులోనూ సెన్సిబుల్ మూవీస్ మాత్రమే చేయాలని నిర్ణయించుకున్నాడట.
ఈ మార్పులో భాగంగానే ప్రస్తుతం 'ఆంధ్రా కింగ్ తాలూకా' మూవీని చేస్తున్నట్టుగా తెలిసింది. ఇందులో కన్నడ హీరో ఉపేంద్ర సూపర్ స్టార్‌గా కీలక పాత్రలో నటిస్తున్న విషయం తెలిసిందే.
ఇటీవలే ఫస్ట్‌లుక్‌తో పాటు టీమ్ గ్లింప్స్‌ని కూడా రిలీజ్ చేసి సినిమాపై అంచనాల్ని పెంచేసింది. మాస్ ఎలిమెంట్స్‌తో సాగే ఎమోషనల్ లవ్ డ్రామాగా దీన్ని తెరకెక్కిస్తున్నారు. అయితే ఈ సినిమా నుంచి రామ్ కొత్త ఫార్ములాని ఫాలో అవుతున్నట్టుగా తెలుస్తోంది. డబుల్ ఇస్మార్ట్ మూవీ వరకు రూ.25 నుంచి రూ.30 కోట్ల వరకు పారితోషికాన్ని డిమాండ్ చేసిన రామ్ 'ఆంధ్రా కింగ్ తాలూకా' కు మాత్రం ఆ స్థాయిలో డిమాండ్ చేయడం లేదట. ఈ సినిమాకు కొత్త పద్ధతిని పాటిస్తున్నాడట. ఈ సినిమాకు రూ.10 కోట్లు మాత్రమే పారితోషికం తీసుకుంటున్న రామ్ మిగతా మొత్తాన్ని సినిమా లాభాల్లో వాటాని తీసుకుంటున్నాడట. ఇదే ఒప్పందాన్ని నిర్మాతలు రామ్‌తో చేసుకున్నట్టుగా ఇన్ సైడ్ టాక్. ఈ మూవీని మైత్రీమూవీ మేకర్స్ నిర్మిస్తున్న విషయం తెలిసిందే. ఇటీవలే సినిమాల నిర్మాణంలో కొత్త పంథాని పాటిస్తున్న మైత్రీ వారు రామ్‌తో ఈ సినిమా కోసం ప్రాఫిట్ అండ్ షేర్ విధానాన్ని అమల్లోకి తీసుకొచ్చారట. మహేష్ బాబు పి డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీలో రామ్‌కు జోడీగా భాగ్యశ్రీ బోర్సే నటిస్తోంది.

# లేడీ క్వీన్‌తో సంయుక్త డేరింగ్ ఎంట్రీ!

పవర్ స్టార్ పవన్ కల్యాణ్ నటించిన యాక్షన్ ఎమోషనల్‌డ్రామా భీమ్లానాయక్. త్రివిక్రమ్ దర్శకత్వ పర్యవేక్షణలో సాగర్ కె. చంద్ర డైరెక్ట్ చేసిన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద కోవిడ్ టైమ్‌లోనూ ఏ స్థాయిలో సందడి చేసిందో అందరికి తెలిసిందే. ఇదే మూవీతో తెలుగు తెరకు ఎంట్రీ ఇచ్చింది మలయాళ సోయగం సంయుక్తమీనన్. ఆ తరువాత కల్యాణ్ రామ్ బింబిసార, డెవిల్, ధనుష్ సార్, సాయి ధరమ్ తేజ్‌తో విరూపాక్ష చిత్రాల్లో నటించి వరుస విజయాలతో క్రేజీ హీరోయిన్‌గా పాపులారిటీని సొంతం చేసుకుంది.! ప్రస్తుతం నందమూరి బాలకృష్ణ, బోయపాటి శ్రీనుల కలయికలో రూపొందుతున్న అఖండ 2లో నటిస్తోంది. దీనిపై భారీ అంచనాలే ఉన్నాయి. నిఖిల్‌తో స్వయంభులోనూ నటిస్తున్న సంయుక్త తాజాగా క్రేజీ ఆఫర్‌ని సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. వెర్సటైల్ డైరెక్టర్‌గా పేరు తెచ్చుకున్న పూరి జగన్నాథ్ డైరెక్షన్‌లోనూ నటించే ఆఫర్‌ని దక్కించుకుంది. విజయ్ సేతుపతి హీరోగా పూరి ఓ భారీ యాక్షన్, ఎమోషనల్ డ్రామాని తెరకెక్కిస్తున్న విషయం తెలిసిందే. ఇందులో టాబుతో పాటు సంయుక్త మీనన్ కూడా కీలక పాత్రలో కనిపించబోతోంది. ఇవన్నీ పక్కన పెడితే సంయుక్త ఈ ఏడాది డేరింగ్ స్టెప్‌కు రెడీ అయిపోయింది. అదే బాలీవుడ్ ఎంట్రీ. బాలీవుడ్‌లో క్రేజీ కథానాయికగా పేరు తెచ్చుకున్న కాజోల్ తన సెకండ్ ఇన్నింగ్స్‌ని దూకుడుగా ప్రారంభించి వరుసగా లేడీ ఓరియెంటెడ్ సినిమా చేస్తోంది. ఇప్పటికే కాజోల్ నటించిన పవర్‌ఫుల్ లేడీ ఓరియెండెట్ ఫిల్మ్ మా రిలీజ్‌కు రెడీ అవుతోంది. జూన్ 27న ఈ మూవీని భారీ స్థాయిలో రిలీజ్ చేయబోతున్నారు. దీనితో పాటు కాజోల్ మరో పవర్ ఫుల్ సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చేసింది. అదే మహారాగ్ని : క్వీన్ ఆఫ్ క్వీన్స్. ఈ సినిమాతో తెలుగు యువకుడు చంద్రన్ తేజ్ ఉప్పలపాటి దర్శకుడిగా బాలీవుడ్ ఇండస్ట్రీకి పరిచయం అవుతున్నాడు. ప్రభుదేవా, నసీరుద్దీన్ షా, జిస్సుసేన్ గుప్తా కీలక పాత్రల్లో నటిస్తున్న ఈ మూవీ ద్వారా సంయుక్త మీనన్ బాలీవుడ్‌కు గ్రాండ్‌గా ఎంట్రీ ఇవ్వబోతోంది. ఇందులో కాజోల్ కూతురిగా సంయుక్త కనిపించబోతోంది. హిందీలో రూపొందుతున్న ఈ మూవీని తెలుగుతో పాటు తమిళ, మలయాళ, కన్నడ భాషల్లోనూ భారీ స్థాయిలో రిలీజ్ చేయబోతున్నారు.



# నటుడు ఆర్య ఇంట్లో ఐటీ దాడులు



చెన్నైలోని "సీ షెల్" రెస్టారెంట్లపై ఆదాయపు పన్ను శాఖ (ఐటీ) అధికారులు బుధవారం ఉదయం ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ రెస్టారెంట్ చైన్‌తో గతంలో సంబంధాలున్న ప్రముఖ తమిళ నటుడు ఆర్య నివాసంలోనూ ఏకకాలంలో సోదాలు జరగడం ప్రాధాన్యం సంతరించుకుంది. అన్నా నగర్, వేలచ్చేరి సహా నగరంలోని పలు "సీ షెల్" రెస్టారెంట్ శాఖలలో ఉదయం నుంచే ఈ తనిఖీలు కొనసాగుతున్నాయి. వివరాల్లోకి వెళితే.. ఈరోజు ఉదయం ఐటీ అధికారుల బృందాలు "సీ షెల్" రెస్టారెంట్ల కార్యాలయాలు, శాఖలకు చేరుకున్నాయి. అన్నా నగర్ బ్రాంచ్‌లో ఐదుగురికి పైగా అధికారులు రెండు వాహనాల్లో ఉదయం 8 గంటలకు చేరుకుని తనిఖీలు ప్రారంభించినట్లు తెలిసింది. పోలీసుల బందోబస్తు నడుమ ఐటీ అధికారులు ఈ సోదాలు నిర్వహిస్తున్నారు. ఇదే సమయంలో పూనమల్లి హై రోడ్ లో ఉన్న నటుడు ఆర్య నివాసంలో కూడా మరో ఐటీ బృందం సోదాలు చేపట్టింది. గతంలో నటుడు ఆర్య ఈ అరేబియన్ రెస్టారెంట్ చైన్‌ను ప్రారంభించారు. ఆ తర్వాత ఆర్య ఈ రెస్టారెంట్లను కేరళకు చెందిన కున్హి మూసా అనే వ్యాపారవేత్తకు విక్రయించినట్లు వార్తలు వస్తున్నాయి. ఇప్పటికే కేరళలో కున్హి మూసాకు సంబంధించిన ఆస్తులపై ఐటీ శాఖ నిఘా పెట్టిందని, ఆ విచారణలో భాగంగానే చెన్నైలోని ఈ రెస్టారెంట్లు, ఆర్య నివాసంపై దాడులు జరుగుతున్నాయని భావిస్తున్నారు. ప్రధానంగా రెస్టారెంట్ ఆర్థిక లావాదేవీలు, యాజమాన్య మార్పులకు సంబంధించిన అంశాలపై ఐటీ అధికారులు దృష్టి సారించినట్లు తెలుస్తోంది. నటుడు ఆర్య కేరళకు చెందినవాడైనప్పటికీ, "అరిన్తుమ్ అరియామలుమ్" సినిమాతో తమిళ చిత్ర పరిశ్రమలో తనదైన ముద్ర వేసి, పలు విజయవంతమైన చిత్రాలతో స్టార్‌గా ఎదిగారు. ప్రస్తుతం ఆయన పా. రంజిత్ దర్శకత్వంలో "వెట్టువమ్" చిత్రంలో నటిస్తున్నారు. ఈ దాడులకు సంబంధించిన మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

# ఏపీ హైకోర్టులో 'కన్నప్ప'కు ఊరట



మంచు మోహన్ బాబు, విష్ణు నిర్మించి, నటించిన కన్నప్ప చిత్రంలోని సన్నివేశాలు, పాత్రల పేర్లు బ్రాహ్మణ సామాజిక వర్గాన్ని కించపరిచే విధంగా ఉన్నాయని బ్రాహ్మణ చైతన్య వేదిక అధ్యక్షుడు సిరిపురపు వెంకట శ్రీధర్ ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై నిన్న ఏపీ హైకోర్టు విచారణ జరిపింది. పిటిషనర్ తరపు న్యాయవాది వాదనలు వినిపిస్తూ ఈ నెల 27న చిత్రం విడుదల కానున్నందున ఆ ప్రక్రియను నిలువరించాలని కోరారు. ఇందుకు అంగీకరించని హైకోర్టు.. ప్రతివాదులైన కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ కార్యదర్శి, సీబీఎఫ్ సీ, సీఈవో, సీబీఎఫ్ సీ ప్రాంతీయ కార్యాలయ అధికారి, ఏపీ ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్, దర్శకుడు ముఖేష్ కుమార్, నటులు మోహన్ బాబు, విష్ణు, కన్నెగంటి బ్రహ్మానందం, పి. వెంకట ప్రభుప్రసాద్, సప్తగిరిలకు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను ఆగస్టు 1కి వాయిదా వేసింది. సినిమా విడుదల అయ్యాక అభ్యంతరకర విషయాలు ఉంటే తొలగించేలా ఆదేశిస్తామని న్యాయమూర్తి పేర్కొన్నారు. దీంతో కన్నప్ప చిత్రం విడుదలకు హైకోర్టు నుంచి గ్రీన్ సిగ్నల్ వచ్చినట్టయింది.

# మారుతి నెక్స్ట్ టార్గెట్ బన్నీ-చరణ్!

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ తో మారుతి సినిమా 'రాజాసాబ్' తీయడం అన్నది ఊహించనది. అనుకోకుండా ఈ కాంబినేషన్ సెట్ అయింది. కామెడీ నేపథ్యం గల హారర్ చిత్రాలను ప్రభాస్ లైక్ చేసే హీరో కావడంతో మారుతికి ఈ ఛాన్స్ దక్కిందన్నది కాదనలేని వాస్తవం. ఈ కాంబినేషన్ లో సినిమా ప్రచారం మొదలైన కొత్తలో కొన్ని విమర్శలు కూడా తెరపైకి వచ్చాయి. పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ మారుతితో ఏ తరహా సినిమా తీస్తాడు? అన్నది ప్రధానంగా హైలైట్ అయింది. మెగా కాంపౌండ్ కు చెందిన మారుతి కి బన్నీ అవకాశం ఇవ్వకుండా ప్రభాస్ ఛాన్స్ ఇవ్వడం ఏంటనే సందేహం కూడా వ్యక్తమైంది. కారణాలు ఏవైనప్పటికీ మారుతికి దర్శకుడిగా మంచి అవకాశం ఇది. 'రాజా సాబ్' సక్సెస్ అన్నది అతడిని స్టార్ డైరెక్టర్ల జాబితాలో నిలబెట్టే చిత్రమవ్వాలి. ఇంత వరకూ మారుతి స్టార్ డైరెక్టర్ల జాబితాలో స్థానం సంపాదించని సంగతి తెలిసిందే. ఇప్పటి వరకూ కొంత మంది దర్శకులు మాత్రమే ఆ రేసులో ఉన్నారు. వాళ్లతోనే రామ్ చరణ్, ఎన్టీఆర్, బన్నీ, మహేష్ లాంటి స్టార్ హీరోలు సినిమాలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇలాంటి స్టార్లతో మారుతికి అవకాశాలు రావాలంటే రాజాసాబ్ సక్సెస్ అన్నది అత్యంత కీలకం. ప్రభాస్ పాన్ ఇండియా మార్కెట్ 2000 కోట్లపైనే. కానీ రాజాసాబ్ యూనివర్శల్ కాన్సెప్ట్ కాదు కాబట్టి ప్రభాస్ మార్కెట్ ఆధారంగా బేరీజు వేయడానికి లేదు. ఈ నేపథ్యంలో మారుతి తన కథా బలం...ప్రభాస్ ఇమేజ్ తో మెప్పించగలిగి మంచి వసూళ్లు సాధించిన చిత్రంగా అందించాలి. ఈ సినిమా బడ్జెట్ 400 కోట్లు అంటున్నారు. అలాగైతే సినిమా 1000 కోట్లు రాబట్టి. అప్పుడే మారుతి స్టార్ డైరెక్టర్ల లీగ్ లో చేరేది. బన్నీ...చరణ్ లతో సినిమాలు తీయాలన్నది మారుతికి ఎప్పటి నుంచో ఉన్న కల. ఆ కల సాకార మవ్వాలంటే? రాజాసాబ్ సక్సెస్ అత్యంత కీలకం



# '8 వసంతాలు' అలాంటి కథే: డైరెక్టర్ ఫణీంద్ర




పాన్ ఇండియా నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ నిర్మించిన '8 వసంతాలు' ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమవుతోంది. ఈ చిత్రానికి ఫణీంద్ర నర్సెట్టి దర్శకత్వం వహించారు. అనంతిక సునీల్‌కుమార్ లీడ్ రోల్ పోషించారు. నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ నిర్మించిన 8 వసంతాలు సోల్‌ఫుల్ సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ ఇవ్వబోతోంది. ఈ చిత్రం జూన్ 20న వరల్డ్ వైడ్ విడుదల కానుంది. ఈ సందర్భంగా దర్శకుడు ఫణీంద్ర నర్సెట్టి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. "ఒక బలమైన స్త్రీ పాత్ర చుట్టూ కథను చెప్పాలని అనిపించింది. మా అత్తయ్యలు, ఇంట్లో, చుట్టుపక్కల చాలా బలమైన స్త్రీ పాత్రల మధ్య పెరిగాను. ఎప్పటినుంచో ఆ దృక్కోణం ఉంది. ఈ ఫిల్మ్ తో ఒక పూర్ణస్థాయి తీసుకోవాలనిపించింది. నేను రాసుకున్న పాత్రకు అనంతిక సరిగ్గా సరిపోయింది. కేవలం నటిగానే కాదు, దాదాపు 13 కళలలో ఆమెకు ప్రవేశం ఉంది. తనకి మార్షల్ ఆర్ట్ వచ్చు. శుద్ధి అయోధ్య పాత్రకు ఆమె పూర్తి న్యాయం చేసింది. ఎలాంటి పరిస్థితుల్లోనైనా తన హుందాతనాన్ని కోల్పోకుండా ఉండే అమ్మాయి ప్రయాణం ఇది. ఎలాంటి పరిస్థితుల్లోనైనా ఆమె నిలదొక్కుకుంటుంది. ప్రేమ రెండు దశల్లో జరుగుతుంది. 19 ఏళ్లలో జరిగే ప్రేమ, 27 ఏళ్ల వయసులో జరిగే ప్రేమలో తనలో మానసికంగా ఉన్న తేడాను చాలా సున్నితంగా చూపించాలని అనుకున్నాను. హీరోయిన్ పాత్ర ఎన్ని కష్టాలు వచ్చినా మృదుత్వాన్ని కోల్పోదు. ఈ సినిమాను కాశ్మీర్, కన్యాకుమారి, ఊటీ, ఆగ్రా.. ఇలా చాలా అద్భుతమైన లోకేషన్స్‌లో షూట్ చేశాం. కథే సినిమాను అక్కడికి తీసుకెళ్లింది"అని అన్నారు.